

8 పేజీలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
గురువారం | 16 నవంబర్ 2023 | www.navatelangana.com

తెలంగాణ నెంబర్‌వన్



- 24 గంటల కరెంట్, ధరణి ఉండాలా వద్దా
- తలరాతను మార్చే ఆయుధం ఓటు
- రాజకీయమంటే సినిమా మ్యాట్నీ షో కాదు
- కాంగ్రెస్‌ను నమ్మి మోసపోతే గోస పడతాం
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అనూహ్యమైన అభివృద్ధి
- పద్మకు ఓటేసి గెలిపించండి.. అభివృద్ధి చేస్తా
- మెదక్ ప్రజాశీర్వాద సభలో సీఎం కేసీఆర్

నవతెలంగాణ - మెదక్

రాష్ట్ర తలసరి ఆదాయం, నాణ్యమైన విద్యుత్, సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ నెంబర్ 1 స్థానంలో ఉందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని సీఎస్ఐ మైదానంలో మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాశీర్వాద సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ ఒక రాష్ట్రం అభివద్ధిలో వెనుకకు పోయిందా? ముందుకు పోయిందా చూడాలంటే ఆ రాష్ట్ర తలసరి ఆదాయం గమనించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సమయంలో 2014లో తెలంగాణ తలసరి ఆదాయం ఇండియాలో 18, 19వ ర్యాంక్ ఉందని, ప్రస్తుతం నెంబర్ 1 స్థానంలో ఉందన్నారు. సంక్షేమంలో ఇండియాలోనే తెలంగాణ నెంబర్ 1 అని మనకు సాటి ఎవరూ లేరని తెలిపారు. తెలంగాణలో ప్రజల హక్కుల సాధన కోసం పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ చరిత్రలో పేదల సంక్షేమం, నాణ్యమైన కరెంట్, రైతుకు సాగు నీరు, పరిశ్రమలు, ఐటీ రంగాలపై దష్టి పెట్టి పని చేయడం జరిగిందన్నారు. ఆ చరిత్ర ప్రజల కళ్ల ముందే ఉందన్నారు. అదేవిధంగా కాంగ్రెస్‌కు 50 ఏళ్ల చరిత్ర ఉందని, అందులో సాగు, తాగు నీటి, కరెంట్ కష్టాలు, ఆకలి చావులు, రైతుల ఆత్మ హత్యలు చవిచూడాల్సి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పాలనలో చాలా గందరగోళ పరిస్థితులు

మిగతా 2లో..

గజ్వేల్ బరిలో..

44 మంది అభ్యర్థులు

- అత్యల్పంగా దుబ్బాక, నర్సాపూర్‌లో 11 మందే
- సంగారెడ్డిలో 28... జహీరాబాద్‌లో 22 మంది
- ముగిసిన నామినేషన్ల ఉపసంహారణ పక్రియ
- 11 నియోజకవర్గాలు...222 మంది అభ్యర్థులు
- అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు
- ఫలించిన బుజ్జగింపులు...తిరగబడ్డ రెబల్స్
- కాంగ్రెస్‌కు గాలి అనిల్ గుడ్‌బై...బీఆర్ఎస్‌కు వెల్‌కం
- బీఎస్పీ నేతలు గులాబీ గూటికి..?

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



ఎన్నికల బరిలో నిలిచేవాళ్లెవ్వరో తేలిపోయింది. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ ముగిసింది. ఆయా నియోజకవర్గాల్లో ఎవరెవరు పోటీ ఉన్నారనేది ఆర్వోలు ప్రకటించారు. ఆయా పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల అధికారులు గుర్తులు కేటాయించారు. బుజ్జగింపులు, బేరసారాలతో చాలా మంది అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకున్నారు. దీంతో ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థుల సంఖ్య చాలా తగ్గింది. గజ్వేల్ నియోజకవర్గంలో అత్యధికంగా 44 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా నర్సాపూర్, దుబ్బాక నియోజకవర్గాల్లో మాత్రం అతి తక్కువగా 11 మంది బరిలో ఉన్నారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లోని 11 అసెంబ్లీ నియోజకవర్గాలండగా 222 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ ఆ పార్టీకి గుడ్ చెప్పి బీఆర్ఎస్‌కు వెల్‌కం చెప్పేశారు. పలువురు బీఎస్పీ అభ్యర్థులు సైతం గులాబీ గూటికెళ్లనున్నట్లు ప్రచారం సాగుతోంది.

మిగతా 2లో..

రామచంద్రాపురంలో సీపీఎం అభ్యర్థి ప్రచారం

నవతెలంగాణ రామచంద్రాపురం

రామచంద్రాపురంలోని ఇక్రిసాట్ ఫెన్సింగ్ ఏరియా, బొంబాయి కాలనీ, శ్రీనివాస్‌నగర్ కాలనీలలో బుధవారం సీపీఎం అభ్యర్థి మల్లికార్జున్ ఎన్నికల ప్రచారం చేశారు. తనను ఆదరించి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్మికులకు, పేదలకు, బడుగు బలహీన వర్గాలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటున్న సీపీఎంకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలి



- ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్

నవతెలంగాణ-సంగారెడ్డి

ఈ నెల 16లోగా ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి కావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, బి ఎల్ ఓ సూపర్వైజర్లు, బి ఎల్ వో లు, సంబంధిత నోడల్ అధికారుల తో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా ఓటర్ స్లిప్పుల పంపిణీ, మదర్ రోల్ ప్రింటింగ్, మార్కెడ్ కాపీ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా

మిగతా 2లో..

టీపీసీసీ అధ్యక్షుడికి వ్యవసాయమంటే తెలియదు

- కనీవిని ఎరగని రీతిలో ప్రజా ఆశీర్వాద సభ
- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు
- బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన

నవ తెలంగాణ నర్సాపూర్



నర్సాపూర్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కనీవిని ఎరగని రీతిలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఉంటుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. నర్సాపూర్ పట్టణంలోని వెల్దుర్తి వెళ్లే మార్గంలో గురువారం నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద

మిగతా 2లో..

పోలింగ్ రోజు ప్రభుత్వ విద్యాసంస్థలకు సెలవు

- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్



పోలింగ్ రోజున ప్రభుత్వ విద్యాసంస్థలు, కార్యాలయాలకు సెలవు ఉంటుందని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. ఈ నెల 30న ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలకు, కార్యాలయాలకు సెలవు ఉంటుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యాలయాలు, పరిశ్రమలకు వేతనంతో కూడిన సెలవులను ఇస్తున్నామన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రమైన సిద్దిపేట అర్బన్ మండలంలోని పొన్నాలలో గల ఇందూరు ఇంజనీరింగ్ కాలేజీకి ఓట్ల కౌంటింగ్‌కు ఒక రోజు ముందు డిసెంబర్ 2, డిసెంబర్ 3న వేతనంతో కూడిన సెలవును ప్రకటిస్తున్నట్టు తెలిపారు.

టీపీసీసీ అధ్యక్షుడికి వ్యవసాయమంటే తెలియదు

(మొదటి పేజీ తరువాయి)

సభ ఏర్పాట్లను బుధవారం మంత్రి హరీశ్‌రావు స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతారెడ్డిలతో కలిసి పరిశీలించారు. సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను ప్రజలు దీవించాలన్నారు. వ్యవసాయం దండుగా అంటున్న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి వ్యవసాయమంటే తెలియదని తెలిపారు. హెచ్‌పీ మోటార్ అర్థం తెలియదని ఎద్దేవా చేశారు. రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో 24 గంటలు కరెంటు ఇస్తూ ఎక్కడా బోర్లకు మీటర్లు బిగించకుండా ఆర్థిక సాయం చేస్తూ రైతుబంధు, రైతు బీమా లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్కే దక్కుతుందని తెలిపారు. సంపదను పెంచండి పేదలకు పెంచండి అన్న నినాదాలు ముఖ్యమంత్రి కేసీఆర్ నిజం చేశారని గుర్తు చేశారు. బీజేపీ, కాంగ్రెస్ అబద్ధపు మాటలకు ప్రజలు మోసపోకూడదని కోరారు. ఈ బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్, ఆయన అనుచరులు, ప్రజా ప్రతినిధులు నర్సాపూర్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ సింగయిపల్లి గోపి, బీజేపీ నాయకులు వారి పార్టీలకు రాజీనామా చేసి బహిరంగ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతారన్నారు. ఈ సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి వెంకట్రామిరెడ్డి, లేబర్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జిల్లా కోఆప్షన్ మెంబర్ మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, టిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, పైడి శ్రీధర్ గుప్తా, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు స్లిప్పుల పంపిణీ చాలా ముఖ్యమైనదని, ప్రతి ఒక్క ఓటరుకు తప్పనిసరిగా ఓటరు స్లిప్పు అందించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా ముద్రించిన ఓటర్ సిప్పుల పంపిణీ ఈనెల 16 లోగా వంద శాతం పూర్తి కావాలని స్పష్టం చేశారు. ప్రతి ఇంటింటికి, గడప గడపకు వెళ్లి ఇవ్వాలన్నారు. బూత్ లెవెల్ అధికారి, బి ఎల్ వో సూపర్వైజర్ ,సెక్టోరల్ అధికారి సమన్వయంతో ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని, ఓటర్ స్లిప్పుల ఉద్దేశం చెప్పాలని, పోలింగ్ రోజున ఖచ్చితంగా ఓటు వేసేలా చైతన్య పరచాలన్నారు. అప్పుడే వంద శాతం ఓటింగ్ జరుగుతుందన్నారు.ఓటర్ స్లిప్పుల పంపిణీలో ఎవరు నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. అంతకుముందు డిఆర్ఓ నగేష్ మాట్లాడుతూ మదర్ రోల్ ప్రింటింగ్, మార్క్డ్ కాపీ,తదితరాలపై రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ టెలికాన్ఫరెన్స్ లో డిఆర్ఓ నగేష్, రిటర్నింగ్ అధికారులు, ఏ ఆర్ ఓ లు, సెక్టోరల్ అధికారులు, నోడల్ అధికారులు, బి ఎల్ ఓ సూపర్వైజర్లు, బి ఎల్ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

సేవ చేయాలని చూస్తే చంపాలని చూస్తారా?

- నాన్నను ఆశీర్వదించండి
- ఎంపీ తనయుడు పృథ్వీ కృష్ణారెడ్డి



నవతెలంగాణ-తొగుట

'సేవ చేయాలని వస్తే నాన్నను చంపాలని చూశారు. ఇది న్యాయమా?' అని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి తనయుడు కొత్త పృథ్వీ కృష్ణారెడ్డి ప్రశ్నించారు. మెదక్ ఎంపీ దుబ్బాక బీఆర్‌ఎస్ ఎమ్మె ల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా బుధవారం తొగుట మండలంలోని వర్ధరాజ్ పల్లి, గోవర్ధన గిరి,చిన్న ముత్యం పేట, గుడికందుల, ఘనపూర్, మెట్టు, బండారుపల్లి గ్రామాల్లో మాజీ ఎమ్మెల్సీ ఫారూక్‌హుస్సేన్‌తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లోకి రాకముందే కొత్త ప్రభాకర్ రెడ్డి కేపీఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఏ గ్రామంలోకి వెళ్లినా ప్రభాకర్ రెడ్డి సేవలను గుర్తు చేస్తున్నారని తెలిపారు. మీ దీవెనలతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని, త్వరలో మీ ముందుకు వొస్తాడన్నారు. తెలంగాణలోని సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలవడం ఎంతో గొప్ప విషయమని మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ అన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జిడిపల్లి రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య,పిఏసీఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి,వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,రైతు బంధు మండల అధ్యక్షుడు బోధనం కనకయ్య, సర్పంచ్ లు ఛత్రి రాజవ్వ, తోయేటి ఎల్లయ్య, గంగని గళ్ల మల్లయ్య,కుంబాల వెంకటమ్మ,కుంభం రఘోత్తమ్ రెడ్డి, ఎంపీటీసీ లు కె.కవిత హరికృష్ణ రెడ్డి, కొమ్ము శరత్,వేల్పుల స్వామి, మష్టి సుమలత కనకయ్య పాల్గొన్నారు.

బీఎస్పీతోనే బహుజన రాజ్యాధికారం







- పటాన్‌చెరు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్
- బీఎస్పీలో చేరిన పెద్దకంజర్ల అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు

నవతెలంగాణ - పటాన్ చెరు

బీఎస్పీతోనే బహుజన రాజ్యాధికారం సాధ్యమని పటాన్ చెరు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం పటాన్‌చెరు మండలం పెద్దకంజర్లకు చెందిన అంబేద్కర్ యువజన సంఘానికి చెందిన 30 మంది సభ్యులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ సమక్షంలో బీఎస్పీలో చేరారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ బీఎస్పీతోనే బహుజన రాజ్యాధికారం సాధ్యపడుతుందని తెలిపారు. నీలం మధు ముదిరాజ్ అనేక సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల కోసం పని చేస్తున్నారని పేర్కొన్నారు. నీలం మధు చేస్తున్న సేవలకు, బహుజన సమాజ్ పార్టీ విధానాలకు ఆకర్షితులమై బీఎస్పీలో చేరినట్లు వెల్లడించారు. తామంతా బీఎస్పీ గెలుపులో తమవంతు బాధ్యతను నిర్వహిస్తూ ప్రచారం చేసి నీలం మధు ముదిరాజ్‌ను ఎమ్మెల్యేగా చట్టసభకు పంపిస్తామని తెలిపారు.

అవినీతి పాలకులను ఓడిద్దాం

నవ తెలంగాణ-అమీన్‌పూర్

అవినీతి అక్రమ పాలకులకు బుద్ధి చెప్పేలా ప్రజలందరూ విజ్ఞతతో తన ఓటు హక్కును వినియోగించుకుని బీఎస్పీకి ఒక అవకాశం ఇవ్వాలని పటాన్‌చెరు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కోరారు. బుధవారం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమీన్‌పూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తానన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తనను గెలిపించిన 100 రోజుల్లో అమీన్పూర్ మున్సిపాలిటీకి అన్ని వసతులతో కూడిన ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తీసుకొస్తానని హామీ ఇచ్చారు. విద్యకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని వెల్లడించారు. మీ ఇంటి బిడ్డగా మీ అందరికి సేవ చేసే లక్ష్యంతోనే రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తానని అన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలంతా ఏనుగు గుర్తుపై ఓటు వేసి బీఎస్పీని అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలువురు యువకులు నీలం మధు ముదిరాజ్ కు మద్దతుగా బీఎస్పీ పార్టీలో చేరారు. వారందరికీ బీఎస్పీ కండువా వేసి నీలం మధు ముదిరాజ్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్, అన్వర్ పటేల్, తిరుమల రెడ్డి, దండు జ్ఞానేశ్వర్,కుమార్, వీరేష్,రమేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ బరిలో 44 మంది అభ్యర్థులు

(మొదటి పేజీ తరువాయి)

సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గం ఎన్నికల బరిలో 44 మంది అభ్యర్థులు మిగిలారు. ఆ నియోజకవర్గంలో 127 మంది నామినేషన్లు వేయగా నామినేషన్ల పరిశీలన పూర్తయ్యాక 114 మంది అభ్యర్థులే మిగిలారు. వీరిలోనూ 70 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో పోటీలో 44 మంది మాత్రమే మిగిలారు. ఈ నియోజకవర్గంలో మల్లన్నసాగర్, హైదరాబాద్‌లోని భూ నిర్వాసితులు తమ నిరసనను వ్యక్తం చేసేందుకు పలువురు నామినేషన్లు వేశారు. వీరితో పాటు కొందరు స్వతంత్ర అభ్యర్థులుగా కూడా నామినేషన్లు వేశారు. నామినేషన్ల పరిశీలనలో తిరస్కరించినవి పోగా 114 మందికి గాను వారిలో కొందరితో చర్చలు జరిపారు. బుజ్జగించారు. బేరసారాలు నడిపారు. దీంతో 70 మంది అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకున్నారు. వందకు పైగా అభ్యర్థులు పోటీలో ఉంటే ఎక్కువ ఈవీఎంలు పెట్టాల్సి వస్తది. ఇది ప్రధాన పార్టీలకు నష్టం చేకూర్చే ప్రమాదమున్నందున బుజ్జగింపుల ద్వారా చాలా మందిని పోటీలో లేకుండా చేసుకున్నారు. సీఎం కేసీఆర్ పోటీ చేస్తున్న నియోజకవర్గం కావడంతో ఎక్కువ మంది పోటీలో ఉండకుండా జాగ్రతలు తీసుకున్నారు. ఆ తర్వాత సంగారెడ్డి నియోజకవర్గంలో 28 మంది అభ్యర్థులు పోటీలో మిగిలారు. ఇక్కడ 30 మంది నామినేషన్లు చెల్లగా అందులో ఇద్దరు మాత్రమే ఉపసంహరించుకున్నారు. జహీరాబాద్‌లో 22 మంది, సిద్దిపేటలో 21 మంది, హుస్నాబాద్‌లో 19 మంది, నారాయణఖేడ్‌లో 18 మంది, అందోల్ (ఎస్సీ) 18 మంది, పటాన్‌చెరులో 16 మంది, మెదక్‌లో 14 మంది, నర్సాపూర్‌లో 11 మంది, దుబ్బాకలోనూ 11 మంది అభ్యర్థులు మాత్రమే పోటీలో మిగిలారు.

అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు

పోటీలో మిగిలిన అభ్యర్థులకు ఎన్నికల గుర్తుల్ని కేటాయించారు. తెలుగు అక్షరమాల ప్రకారం పోటీలో ఉన్న అభ్యర్థులకు వరుక క్రమంలో గుర్తుల్ని కేటాయించారు. ఎన్నికల కమిషన్ గుర్తించిన జాతీయ, రాష్ట్ర పార్టీల అభ్యర్థులకు ఆయా పార్టీలకు చెందిన గుర్తుల్ని కేటాయించారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో ఉన్న వారికి రాజకీయ పార్టీలకు సంబంధంలేని ఇతర గుర్తుల్ని కేటాయించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, సీపీఐఎం, బీఎస్పీ, పార్వర్డ్‌బ్లాక్, యువ తులసీ లాంటి పార్టీలకు 11 నియోజకవర్గాల్లోనూ ఒకే రకమైన గుర్తుల్ని కేటాయించారు. బీఆర్ఎస్ అభ్యర్థులకు కారు, కాంగ్రెస్ అభ్యర్థులకు చెయ్యి, సీపీఐఎం అభ్యర్థులకు సుత్తికొడవలి నక్షత్రం, బీజేపీ అభ్యర్థులకు కమలం, బీఎస్పీ అభ్యర్థులకు ఏనుగు, పార్వర్డ్‌బ్లాక్ అభ్యర్థులకు సింహం, యువ తులసీ అభ్యర్థులకు రోడ్‌రోలర్ గుర్తుల్ని కేటాయించారు. ఏ అభ్యర్థి పేరు, గుర్తు ఏ ఈవీఎంలలో ఉండనుందనే విషయాల్ని కూడా అధికారులు ప్రకటించారు.

ఫలించిన బుజ్జగింపులు, బేరసారాలు

ఎన్నికల బరిలో పోటీకి సై అంటూ అనేక మంది నామినేషన్లు వేశారు. కొందరు రెబల్స్‌గా మరికొందరు బేరసారాల కోసం వేయగా ఇంకొందరేమో తమ సమస్యను పరిష్కరించలేదంటూ నిరసన తెలిపేందుకు నామినేషన్లు వేశారు. గజ్వేల్ నుంచి 127 మంది నామినేషన్లు వేయగా వారిలో ఎక్కువ మంది ఉపసంహరించుకునేలా ప్రయత్నాలు చేశారు. బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు జరిపిన మంతనాలు ఫలించాయి. ఏకంగా 70 మంది వరకు అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. సిద్దిపేటలో సైతం 16 మంది, హుస్నాబాద్‌లో 15 మంది, పటాన్‌చెరులో 9 మంది అభ్యర్థులు బరిలోంచి తప్పుకున్నారు.

బీఆర్ఎస్‌లోకి గాలి అనిల్‌కుమార్

నర్సాపూర్, పటాన్‌చెరు టికెట్ ఆశించిన కాంగ్రెస్ ముఖ్య నాయకుడు గాలి అనిల్‌కుమార్ ఆ పార్టీకి గుడ్‌బై చెప్పారు. బుధవారం ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పకముందే బీఆర్ఎస్ నేతలు ఆయనతో సంప్రదింపులు జరిపారు. కాంగ్రెస్ టికెట్ రాలేదన్న అసంతృప్తితో ఉన్న ఆయన కేసీఆర్ సమక్షంలో నర్సాపూర్‌లో జరిగే సభలో గులాబీ కండువా కప్పుకోనున్నారు. అదే విధంగా పలు నియోజకవర్గాల్లోని బీఎస్పీ నాయకుల్ని సైతం బీఆర్ఎస్‌లోకి రాగేందుకు చర్చలు జరుగుతున్నట్లు చెబుతున్నారు. పటాన్‌చెరు బీఎస్పీ అభ్యర్థి నీలం మధు సైతం బీఆర్ఎస్‌లోకి తిరిగొస్తారంటూ సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతోంది. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లోని బీఎస్పీ అభ్యర్థుల్లో కొందరు బీఆర్ఎస్ వైపు చూస్తున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా ఆయా నియోజకవర్గాల్లో కాంగ్రెస్, బీజేపీ అసమ్మతి నాయకుల్ని సైతం ఆకర్షించేందుకు బీఆర్ఎస్ ట్రబుల్ సూటర్ ప్రయత్నాలు ముమ్మరం చేశారంటున్నారు.

దేశంలో తెలంగాణ నెంబర్ వన్

(మొదటి పేజీ తరువాయి)

ఉండేవని, అన్నింటినీ సరి చేసి పదేళ్లలో బీఆర్ఎస్ ఏం చేసిందో ప్రజల కళ్ల ముందట ఉంచడం జరిగిందన్నారు. రైతుల సంక్షేమం కోసం ఐదు కార్యక్రమాలను చేపట్టినట్లు వివరించారు. మెదక్‌లో అప్పటి కలెక్టర్ సూచనల మేరకు నీటి తీర్వ బకాయి డబ్బులను రద్దు చేయడం జరిగిందని, నీటి ట్యాక్స్ లేదని తెలిపారు. 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంట్, రైతుబంధు ఇవ్వడంతో పాటు రైతు పండించిన ధాన్యాన్ని నష్టం వచ్చినా కొంటున్నట్లు వెల్లడించారు. ఎన్నికలు వచ్చాయంటే అబద్ధాలు చెప్పడం, అభాండాలు వేయడం, ఇష్టమొచ్చిన ప్రచారాలు, వాగ్దానాలు చేయడం, జనాలను మోసం చేయడం జరుగుతుంతటదని, ఇది ప్రజాస్వామ్య పరిణతికి మంచిది కాదన్నారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో ప్రజాస్వామ్య ప్రక్రియలో రావాల్సినంత పరిణతి రాలేదన్నారు. ఎన్నికలు వస్తె పార్టీకి ఒక మనిషి నిలబడతారని, నిలబడిన అభ్యర్థుల మంచి చెడ్డలు చూడాల్సినది ఓటరుపై ఉందన్నారు. ఓటేసి అభ్యర్థి గెలిస్తే ఏం చేస్తారు, ఇంతకు ముందు ఏం చేశారు, వీళ్ల వెనక పార్టీల చరిత్ర చూడాలన్నారు. ఆ పార్టీకి అధికారం ఇస్తే ఏం చేశాయి.. ఏం చేయలేదు గమనించాలని కోరారు. ప్రజల చేతిలో ఉండే ఓకే ఒక్క పెద్ద ఆయుధం ఓటు అని, దాన్ని మంచి చేసే వారికి వేయాలని కోరారు. 30 వ తారీకు జరిగే ఎన్నికల్లో ఓట్లు పడతాయని, 3 వ తారీకు ఎవరో ఒకరు గెలుస్తారని తెలియజేశారు. కానీ అక్కడితో కథ అయిపోదన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ అభ్యర్థిని గెలిపిస్తేనే భవిష్యత్ ఉంటదన్నారు. ఓటు మీ తలరాతను రాస్తదని, ఆలోచించి ఓటేయాలని లేదంటే ఆ ఓటే కాటేసే పరిస్థితి ఉంటదని సూచించారు. తెలంగాణకు కాంగ్రెస్ రూపంలో పెద్ద ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. కేసీఆర్ కు పని లేదని, ప్రజలు కట్టిన పన్నులతో రైతు బందు ఇచ్చి దుబారా చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. రైతు బందు దుభార నా.. ఉండాలా వద్దా.. 24 గంటల కరెంట్ వేస్ట్ అంటున్నారు ఉండాలా వద్దా.. అని ప్రజలను ప్రశ్నించారు. టిపిసీసి చీఫ్ రేవంత్ రెడ్డి 3 గంటల కరెంట్ చాలని అంటున్నారు. ఆ కరెంట్ తో ఒక మడి తడుస్తదా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ, మల్లు భట్టివిక్రమార్క కాంగ్రెస్ వస్తె ధరణి తీసి బంగాళా ఖాతంలో వేస్తాం అంటుండ్రు అని, ధరణీ తీసేస్తే దళారుల రాజ్యం, పైరవీ కారుల రాజ్యం వస్తదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నీ ఓటుతోనే నీ కన్ను పొడిచే పరిస్థితులను తీసుకుని వస్తుందన్నారు. కాంగ్రెస్ అనాలోచితంగా, అవగాహన లేకుండా మాట్లాడుతుందన్నారు. ఉన్న తెలంగాణను ఊడగిట్టి రాచిరంపాన పెట్టిన కాంగ్రెస్ మళ్లీ కొత్త రూపంతో వస్తోందని, మోసపోతే గోస పడతామన్నారు. రాజకీయాలను సులభంగా తీసుకోవద్దని, రాజకీయం అంటే సినిమా మ్యాట్ ని షో కాదని ఎవరో చెప్పారని ఓటేస్తే ఆ ఓటే మనలను కాటేస్తేదని వ్యాఖ్యానించారు. మెదక్ అభ్యర్థి పద్మ నా బిడ్డ అని ఒట్టిగనే చెప్పలేదన్నారు. రామాయంపేట ఆర్డీవో కార్యాలయం, డిగ్రీ కాలేజ్ జీవో తీసుకొచ్చిందని తెలిపారు. పద్మ అనుకుంటే పనులు పూర్తి అవుతాయన్నారు.

పద్మను గెలిపిస్తే రింగ్ రోడ్డు, ఇంజనీర్ కలశాల నడుచుకుట వస్తదని తెలిపారు.

కేసీఆర్ ఆశీస్సులతో మరింత అభివృద్ధి చేస్తా

- ఆడ బిడ్డలా ఆదరించి ఆశీర్వదించండి
- మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్

కేసీఆర్ ఆశీస్సులతో మెదక్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, ఆడ బిడ్డలా ఆదరించి ఆశీర్వదించాలని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని సీఎస్ఐ చర్చి ప్రాంగణంలో మంత్రి హరీశ్ రావు సమక్షంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ ప్రాంతంలోని ఎంఎన్, ఎఫ్ఎన్ కెనాల్‌కు నీళ్ళు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే అని, ఘనపురం ఆనకట్ట లైనింగ్‌కు రూ.100 కోట్ల నిధులు ఇచ్చి,



మంజీరా, హల్దీ మీద చెక్ డ్యాంలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే అని తెలిపారు. బీఆర్ఎస్ రైతుల కోసం ఏర్పడిన ప్రభుత్వమని తెలిపారు. మెదక్ నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలకు కాళేశ్వరం జలాలు అంది పంటలు సస్యశ్యామలమయ్యే విధంగా హామీ ఇవ్వాలని కేసీఆర్‌ను కోరారు. రాబోయే కాలంలో ఇచ్చిన హామీ మేరకు మెదక్‌కు రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల కావాలనే ప్రజల కోరికను నెరవేర్చాలని సీఎంను కోరారు. సీఎం కేసీఆర్ మెదక్‌కు రూ. 50 కోట్ల నిధులను మంజూరు చేసి అనేక రకాల పథకాలను అమలుచేయడం జరిగిందని తెలియజేశారు. కొందరు ఆఫీసులు తరలిపోతున్నాయని అసత్య ప్రచారం చేస్తున్నారని, పద్మక్క ఉన్నంత వరకు ఏ ఒక్క ఆఫీసు తరలిపోయే పరిస్థితి రానివ్వదని స్పష్టం చేశారు. జిల్లా కార్యాలయాలు ఏర్పాటు, మెడికల్ కళాశాల, రామాయంపేట డివిజన్ ఏర్పాటు చేసుకున్నామన్నారు. కేసీఆర్ బిడ్డలా భావించి మరోసారి ఆదరించి ఆశీర్వదించాలని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే పద్మ కోరారు.

ఇంటింటా బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-వెల్దుర్తి

రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో వెల్దుర్తితో పాటు చేరిలా, ఎలకపల్లి, ఆరెగూడెం, చర్లపల్లి తదితర గ్రామాల్లో ఇంటింట ప్రచార నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు పరిచిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. బి ఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి మరింత అభివృద్ధి చెందాలని సూచించారు. ఎంపిటిసి మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొత్త గంగాధర్ , ముక్తా బాయ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆరు గ్యారంటీలను ప్రకటించి తెలంగాణ ప్రజలకు అందించడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పంజా మహేందర్. నసీరుద్దీన్, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, కన్నాపురం బాగా గౌడు, పంజా బాబు, పంజ ఎల్లమ్, సామల మహేష్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చిలిపిచేడ్



మండల పరిధిలోని గంగారం, అజ్జమారి గ్రామాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు బుధవారం ఇంటింటి ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రెండు లక్షల రుణమాఫీ, 6 గ్యారంటీలు అమలు చేస్తుందని, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలు మరెన్నో ఉన్నాయన్నారు. ఒకసారి ఛాన్స్ ఇస్తే రైతులకు తెలంగాణ ప్రజలకు మేలు జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్య క్షుడు పండరి, విఠల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

ఎంపీపీ జంగం శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్



గ్రామాల అభివృద్ధికి అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి కృషి చేయాలని పెద్ద శంకరంపేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజా ప్రతినిధులు అధికారులు గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, ఎంపీటీసీలు దత్తు, వీణ, సుభాష్ గౌడ్ , దామోదర్, కళాలి, మానస, స్వప్న, రాజేశ్వర్, కో ఆప్షన్ సభ్యులు యడుల్, ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా, సూపరిండెంట్ షాకీర్, ఆయా గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ముదిరాజ్ సంఘం నాయకులు

మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కొల్చారం

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డికి మద్దతుగా ఆయన సతీమణి శైలజా రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కొల్చారం, వరిగుంతం, రాంపూర్, కిష్టాపూర్, చిన్నఘనపూర్ తదితర గ్రామాలలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలోని ఆరు అంశాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నఘనాపూర్‌లో ముదిరాజ్ సంఘానికి చెందిన 200 మంది కార్యకర్తలు అధికార బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో చిన్నఘనపూర్ సహకార సంఘం అధ్యక్షులు మందనాగులు, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు మూర లక్ష్మయ్య, దుర్గాభవాని ఆలయ కమిటీ చైర్మన్ వెంకటపురం



సిద్ధిరాములు, సహకార సంఘం డైరెక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన సుమారు 200 మంది కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్, చిన్నఘణపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేశం, నాయకులు మధుసూదన్ రెడ్డి, గోవర్ధన్, మహేశ్వర్ రెడ్డి, అనిల్, మహిళా కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షురాలు గొంద అనిత, కృష్ణ, రాంపూర్ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ప్రవళిక మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభాకర్ రెడ్డి కోలుకోవాలని పూజలు

నవతెలంగాణ-చేగుంట

దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుతూ ఇబ్రహీంపూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త కిషన్ రావు దేశ్‌ముఖ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శుక్రవారం శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక హెూమం నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ హాజరుకావాలని కోరారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కొత్త ప్రభాకర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఈ హెూమం నిర్వహిస్తున్నామన్నారు. దుబ్బాకలో గులాబి జెండా ఎగరడం ఖాయమన్నారు. కొత్త ప్రభాకర్ రెడ్డి భారీ



మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దోరగొల్ల రాములు, వార్డ్ మెంబర్లు కనకరాజు, మల్లేశం, వడ్ల రాజు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్‌ల నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-చేగుంట

చేగుంట (ఉమ్మడి) మండలం నడిమి తండా గ్రామపంచాయతీలో కాంగ్రెస్, బీజేపీలకు చెందిన 30 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పిటిసి శ్రీనివాస్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డిలు పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ గ్రామ అధ్యక్షుడు రమేష్, కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షుడు భాస్కర్, నాయకులు మోహన్, మహేందర్, రమేష్, భాస్కర్, జగన్, రాజు, గోరియ, మహేష్, రెడ్డి, రవి, మోహన్, తదితరులు చేరారు.



ఈ కార్యక్రమంలో వెంకట నరసింహారెడ్డి, సర్పంచ్‌లు దోరగొల్ల రాములు, నడిమి తండా సర్పంచ్ స్వాతి శ్రీనివాస్, మోహన్ రాథోడ్, ఎంపీటీసీ హేలియా నాయక్, పిఏసిఎస్ చైర్మన్ కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ తానిషా పాల్గొన్నారు.

సునీత రెడ్డి ప్రచారానికి అనూహ్య స్పందన

నవతెలంగాణ-నర్సాపూర్



బీఆర్ఎస్ అభ్యర్థి సునీత రెడ్డి చేపడుతున్న ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుంది. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి సునీత రెడ్డి నర్సాపూర్ పట్టణంలో ఇంటింటికి తిరుగుతూ వచ్చే ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అభ్యర్థి సునీత రెడ్డి మాట్లాడుతూ తాను చేపడుతున్న ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తాయని సునీత రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, నాయకుల తంబళ్ల బిక్షపతి, కుమ్మరి, నాగేష్, జ్ఞానేశ్వర్, కృపాచారి, సూరారం, జగదీశ్వర్, రాజేష్, నరసింహులు తదితరులు ఉన్నారు.

కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-పాపన్నపేట



కుటుంబ కలహాలతో ఉరి వేసుకుని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఏఎస్ఐ గాలయ్య తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తాడూరి ఎల్లయ్య, కిష్టమ్మలకు ముగ్గురు సంతానం.గత 12ఏళ్ల కిందట ఎల్లయ్య మృతి చెందగా అప్పటి నుంచి కిష్టమ్మ వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అందులో పెద్ద వాడైన సుమన్ (21) కూలీ పనులు చేసుకుంటూ చేదోడుగా ఉంటున్నాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి కిష్టమ్మ డ్వాక్రా గ్రూపులో చిట్టి డబ్బులు తీసుకుంది. దీంతో చిట్టి డబ్బులు ఎందుకు తీసుకున్నానని సుమన్ తల్లి కిష్టమ్మతో గొడవ పడ్డాడు. దీంతో తల్లి భయపడి నార్సింగిలోని తన చెల్లి ఇంటికి వెళ్ళి పోయింది. ఈ క్రమంలో సుమన్ ఇంట్లోని ఓ గదిలోకి వెళ్ళి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం ఉదయం అటుగా వెళ్లిన బంధువులు గమనించి కిష్టమ్మకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించి తల్లి కిష్టమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం



టీపీసీసీ ఉపాధ్యక్షులు సురేష్ షెట్కార్

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేస్తామని టిపిసిసి ఉపాధ్యక్షులు సురేష్ శెట్కార్ అన్నారు. బుధవారం రాత్రి పెద్ద శంకరంపేటలోని గాంధీ చౌక్ వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని విమర్శించారు. స్థానిక బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూ కబ్జాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆయన వివరించారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సంజీవరెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దించాలన్నారు. సీఎం కేసీఆర్ నిరుద్యోగులను మోసం చేశారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ మాట్లాడుతూ కేసీఆర్ మోసపూరిత హామీలతో ప్రజలందరిని మోసం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలన్నారు. పట్టణ పురవీధుల గుండా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించగా గజమాలతో సంజీవరెడ్డి సురేష్ షట్కార్లను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో పేట సర్పంచ్ అలుగుల సత్యనారాయణ. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిని మధుసూదన్ రాజేందర్ గౌడ్ జనార్ధన్ దాచా సంగమేశ్వర్ దానం పల్లి నారా గౌడ్ గంగారెడ్డి.. ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ- కొల్చారం : నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో గురువారం నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ యువత అధ్యక్షుడు తుంకలపల్లి సంతోష్ రావు కోరారు. శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీత లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించే సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభకు ప్రజలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నవతెలంగాణ

గుర్రాల గొంది ప్రజల ఓటు హరీశ్‌రావుకే



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

గంపగుత్తగా గుర్రాల గొంది గ్రామం హరీష్ రావుకే ఓటు అంటూ గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మానం చేసి ఎంపీపీ ఒగ్గు బాలకృష్ణకు అందజేశారు. బుధవారం నారాయణరావుపేట మండల పరిధిలోని గుర్రాల గొంది గ్రామంలో హరీష్‌రావుకు మద్దతుగా సర్పంచ్ ఆంజనేయులు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, హరీష్ రావు సహకారంతో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం పడుతుందన్నారు. తెలంగాణలో ప్రతి ఇంటికి కేసీఆర్ పథకాలు లబ్ది చేకూరిందన్నారు. సిద్దిపేట లో హరీష్ రావు కు లక్ష 50 వేల మెజార్టీ రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో హరిందర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య, వైస్ ఎంపీపీ సంతోష్, ఎంపీటీసీ హరీష్, సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, మహిళ నాయకురాలు కొంపల్లి పద్మ, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నిజాంపేట్ మండలం కొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్, బీజేపీలకు చెందిన 40 మంది ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం ఇంటింటికి నల్లా, రైతుల కోసం రైతుబంధు, రైతుబీమా, పింఛన్లు, రుణమాఫీలాంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. కాబట్టి అభివద్ధికి పక్షాన నిలబడి.. కారు గుర్తుకు ఓటేయాలని ప్రలజకు విజ్ఞప్తి చేశారు. పార్టీలో చేరిన వారిలో ఎల్లుట్ల మల్లేష్, సాయిలు, కష్ణ, రాజు, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సాయిరెడ్డి, నిజాంపేట్ సర్పంచ్ జగదీశ్వర్ చారీ, కొత్తపల్లి సర్పంచ్ సాయిలు, పార్టీ నాయకులు సాయిలు, నిజాంపేట్ ఉపసర్పంచ్ రాంచందర్ రావు, పార్టీ సీనియర్ నాయకులు కిష్టారెడ్డి, కే.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని గెలిపించండి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలం సిర్గాపూర్ చీమలపాడు అంతర్గం తండాలలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీ సురేష్ శెట్కార్ పార్టీ అభ్యర్థి డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ స్కీములు అమలు చేస్తుందని, చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లోమనీష్ పాటిల్ మండల పార్టీ అధ్యక్షుడు శివరాథోడ్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కళ్యాణ్ రావ్ పాటిల్ మాజీ సర్పంచ్ జాలిల్ సెట్ రవి మాజీ జడ్పీటీసీ జీవుల నాయక్ మాజీ ఎంపీపీ యాదవ్ రెడ్డి మాజీ సర్పంచ్ సుభాష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు

పతుల విజయానికి సతుల ప్రచారం



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థుల హోరాహోరీ ప్రచారం కొనసాగుతుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్‌కు మద్దతుగా ఆయన భార్య ప్రమీల, బీఆర్ఎస్ అభ్యర్థి కే.మాణిక్‌రావుకు మద్దతుగా ఆయన సతీమణి మధులత ఇంటింటి తిరుగుతూ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. చంద్రశేఖర్, మాణిక్‌రావులు నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో తిరుగుతుండగా.. వారి సతీమణులు మాత్రం జహీరాబాద్ పట్టణంలో గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. వారి వెంట కేవలం మహిళా నాయకులకు మాత్రమే తీసుకు వెళ్తుండడంతో ప్రతీ వార్డులో కూడా వారి ప్రచారానికి మహిళల నుంచి మంచి స్పందన లభిస్తున్నది.

మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి పరిహారం అందజేత



నవతెలంగాణ-పటాన్‌చెరు

మండలంలోని పాశంమైలారం పారిశ్రామిక వాడలో గల పార్లే ఆగ్రో పరిశ్రమకు చెందిన కుంచారం సాయికుమార్(25) మూడు నెలల క్రితం మృతి చెందాడు. ఆ కార్మికుడి కుటుంబానికి పరిశ్రమ నుంచి వచ్చే అన్ని రకాల బెనిఫిట్స్‌తో పాటు కార్మికుల ఒకరోజు వేతనంతో కలిపి రూ.2,73,472 చెక్కును యూనియన్ అధ్యక్షులు కే రాజయ్య, హెచ్ఆర్ కరీం, యూనియన్ నాయకులు మతుడి కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. ఇతర కారణాలతో కార్మికుడు చనిపోయాడన్నారు. అగ్రిమెంట్ ప్రకారం యజమాన్యం ఇవ్వాల్సిన అన్నింటిని, కార్మికుల ఒక రోజు వేతనాన్ని కలిపి మృతుడికికుటుంబ సభ్యులకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ సంతోష్ కుమార్‌గౌడ్ ,రాజశేఖర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని చేబర్తి, మర్కుక్, ఇప్పలగూడెం, వర్థరాజ్ పూర్, దామరకుంట తదితర గ్రామాలలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి, ఎంపీపీ తాండపాండు గౌడ్, మంగమ్మ రామచంద్రం యాదవ్, మంద బాల్ రెడ్డిలు కేసీఆర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎర్రబాగు ఆశోక్, అచ్చంగారి భాస్కర్, ప్రవీణ్, గాయత్రి బాలనర్సయ్య, చాడ ప్రసన్న సుధాకర్ రెడ్డి, ఎంపీటీసి పోరం మండలాధ్యక్షులు కృష్ణ యాదవ్, వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్, పత్తి బాబు యాదవ్, ఉపసర్పంచ్ గుర్రాల స్వామి, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, రైతు బంధు సమితి కో అర్డినేటర్ జాలని బాలనర్సయ్య, అత్మ కమిటి డైరెక్టర్ బబ్బూరి రాములుగౌడ్, నాయకులు శమ్మని బాస్కర్, బాలనర్సయ్య, తాడూరి స్వామిగౌడ్ తదితరులున్నారు.

24 గంటలు కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్ కావాలా

- మూడు గంటలు కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలా
- బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

24 గంటలు కరెంటు ఇచ్చే బీఆర్ఎస్ కావాలా? మూడు గంటలు కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలా? ప్రజలు ఆలోచించుకోవాలని బీఆర్ఎస్ పార్టీ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి కోరారు. చేర్యాల మండల పరిధిలోని రాంపూర్, ఆకునూరు, కాశ గుడిసెలు, కొత్త దొమ్మాట, చుంచనకోట, వీరన్నపేట గ్రామాలలో బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో డప్పుచప్పులు, కోలాటాలు, బతుకమ్మలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలిస్తున్న రాష్ట్రాలలో తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని అన్నారు. రాష్ట్రంలో హనుమంతుని గుడి లేని గ్రామం లేదు,సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఊసరవెల్లి లాగ పూటకో పార్టీ మారుస్తూన్నాడని, లోకల్, నాన్ లోకల్ అంటూ విబేధాలు సృష్టిస్తున్నాడని అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే నాయకునికే పట్టాం కట్టాలని ప్రజలను కోరారు.సీఎం కేసీఆర్ మేనిఫెస్టో ప్రకారం మహిళలకు రూ.400లకు గ్యాస్ సిలిండర్, రైతులకు రైతు బంధు,ఆసరా పెన్షన్లు 5016, సౌభాగ్య లక్ష్మీ ద్వార ప్రతి 18 సంవత్సరాలు నిండిన మహిళలకు 3వేల రూపాయలు అందిస్తూ ఇచ్చిన హామీని వంద శాతం అ వ ం ల ం చేస్తామని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, జనగామ జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు మండల శ్రీరాములు, జల్లి సిద్ధయ్య, ఉల్లెంగల ఏకానందం, ఎంపీపీ కర్ణాకర్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డి, సర్పంచ్ లు దినేష్, రేఖ, సొంటి రెక్కల బిక్షపతి, కొండపాక బిక్షపతి, పలువురు ఎంపీటీసీలు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రపంచ వాసి కెక్కేలా ఆలయ నిర్మాణం

- అష్టాదశ శక్తిపీఠ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం
- ఆనంద నిలయం ఆవరణలో ప్రతిష్ట మహోత్సవాలు
- ప్రభుత్వ సలహాదారు రమణాచారి



నవతెలంగాణ-కొండపాక

ప్రపంచ ప్రసిద్ధి చెందేలా అష్టాదశ శక్తిపీఠ సహిత ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణం చేపడుతున్నామని ఆనంద నిలయం ట్రస్ట్ సలహాదారు ప్రభుత్వ సలహాదారు రిటైర్డ్ ఐఏఎస్ కె వి రమణ చారి తెలిపారు. కొండపాకలోని అష్టాదశ శక్తిపీఠ దేవాలయం ఆవరణలో ట్రస్టు సభ్యులతో కలిసి బుధవారం ప్రతిష్ట మహోత్సవ శుభ పత్రికను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కొండపాక ఆనంద నిలయంలో వృద్ధాశ్రమం, అనాథ పిల్లల బాలసదనం, సత్య సాయి బాలికల విద్యాలయం, సత్యసాయి వైద్యాలయం నిర్వహిస్తున్నామన్నారు. అందులో ఇలాంటి శక్తిమయంమైన మరో దేవాలయాన్ని ఏర్పాటు చేయడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. సిద్ధిపేటకు చెందిన గట్టు రాం రాజేశం గుప్తా సత్ సంకల్పంతో ఆయన అందించిన కోటిన్నర రూపాయల సహాయంతో దేవాలయ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు అయిత నాగరాజు, మహంకాళి రాజేశ్వర రావు,పెద్ది వైకుంఠం, గట్టు అమర్నాథ్, గట్టు రవి, గట్టు శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు. రిటైర్డ్ ఇంజనీర్ కొండలరావు ఉన్నారు.

దౌల్తాబాద్‌లో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోసం తల్లి చెరుకు విజయలక్ష్మి ముత్యంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి సతీమణి చెరుకు అర్పిత, చెరుకు కుటుంబ సభ్యులు మంజుల, చెరుకు ఉదయ బుధవారం కాజా మాజీ ఎంపిటిసి మాదంశెట్టి. ఉమాదేవి భద్రయ్య ఆధ్వర్యంలో స్థానిక శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దుబ్బాకలో అభివృద్ధి జరిగిందంటే స్వర్గీయ మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి హయంలోనే ఈ ప్రాంతమంతా అభివృద్ధి జరిగిందన్నారు ఆయన కన్న కలలు సాకారం కావాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పడాల రాములు, మాజీ అధ్యక్షుడు దశరత రెడ్డి, ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండారు లాలు, మాజీ సర్పంచ్ భద్రయ్య, డాకొల్ల ఆంజనేయులు గౌడ్, ఎసు, రాజు, లక్కిరెడ్డి నవీన్ రెడ్డి పాల్గొన్నారు

మన గ్రామం మన రాజ్యం నినాదాన్ని నిజం చేసిన కేసీఆర్

- హుస్నాబాద్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

మన గ్రామం, మన తండా, మన రాజ్యం నినాదాన్ని సీఎం కేసీఆర్ నిజం చేసి మన ఆత్మగౌరవాన్ని పెంచారని, మూడోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని హుస్నాబాద్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్ అన్నారు. బుధవారం హుస్నాబాద్ మండలంలోని జిల్లెల్లగడ్డ, వంగరామయ్యపల్లి, బల్లు నాయక్ తండ, మీర్జాపూర్, పోతారం (ఎస్), నాగారం, ఉమ్మాపూర్, మహమ్మదాపూర్ గ్రామాలలో ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. గిరిజనులు, వివిధ గ్రామాల ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరి ఆశీర్వాదం తనపై ఉండాలని, హుస్నాబాద్ ఎమ్మెల్యేగా మూడవసారి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతిపక్ష పార్టీల నాయకుల కలబొల్లి మాటలు నమ్మొద్దని, మంచి చేసే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరొకసారి గెలిపించుకోవాలని కోరారు.

6 గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం

- పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో నాగరాజ్



నవతెలంగాణ-చిన్నకోడూరు

కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో తెలిపిన 6 గ్యారంటీ పథకాల ప్రచారాన్ని గ్రామ స్థాయిలోకి తీసుకెళ్లాలని డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ పార్టీ నాయకులను కోరారు. చిన్నకోడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని బుధవారం మధ్యాహ్నం ఆయన ప్రారంభించారు. అల్లీపూర్ గ్రామా అంబెడ్కర్ సంఘం నాయకులు, బీజేపి నాయకులను కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూజల హరికృష్ణ భారీ మెజారిటితో గెలిచే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మీసం మహేందర్, పర్శరాం, ఉడుత జయంత్, బత్తిని గణేష్, బర్ల స్వామి, తుమ్మల శ్రీను, మంకాళి మల్లేష్, జెల్ల అజయ్, బాపురెడ్డి, విజయకుమార్ రెడ్డి, పార్టీలో చేరిన వారు మంకాళి యాదగిరి, కామ మహేష్ బాబు, లింగంపల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ అసెంబ్లీ ఎన్నికల బరిలో 44 మంది అభ్యర్థులు

- బీఆర్ఎస్ అభ్యర్థి కేసీఆర్
- కాంగ్రెస్ అభ్యర్థి నర్సారెడ్డి
- బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్

నవ తెలంగాణ -గజ్వేల్

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో బుధవారం కీలక ఘట్టం ముగిసింది. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా 127 మంది అభ్యర్థులు 154 నామినేషన్ వేశారు. ఇందులో 13 మంది స్క్రూటీ లో ఎగిరిపోయారు. మంగళవారం, బుధవారం 70 మంది నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. వారం రోజులుగా అధికార పార్టీ నాయకులు అనేక తంటాలు పడుతున్నారు. ప్రస్తుతం గజ్వేల్ అసెంబ్లీ ఎన్నికల బరిలో మరో 44 మంది అభ్యర్థులు మిగిలారు. ఈ అభ్యర్థులంతా అధికార పార్టీపై వ్యతిరేకతతోనే రంగంలో దిగారు. తెలంగాణ ప్రభుత్వం మల్లన్న సాగర్, కొండ పోచమ్మ జలాశయం భూ నిర్వాసితులు, ధరణి బాధితులు, ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక చాలామంది యువకులు గజ్వేల్ బరిలో ఉండేందుకు నామినేషన్ వేశారు. రంగారెడ్డి జిల్లా వట్టి నాగులపల్లి కి చెందిన 43 మంది నామినేషన్ వేయగా దాదాపు అందరూ నామినేషన్ ఉపసంహరించుకున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వంపై వ్యతిరేకతతోనే గజ్వేల్ అసెంబ్లీ ఎన్నికల చరిత్రలో ఎప్పుడు పదిమందిలోపే అభ్యర్థులు ఉండేది. ప్రస్తుతం ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ అసెంబ్లీ బరి నుంచి మూడోసారి నిలబడడంతో ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని స్వతంత్ర అభ్యర్థులుగా రంగంలో ఉన్నారు. ఏది ఏమైనా గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 321 పోలింగ్ బూతులు ఉండగా ప్రస్తుతం అభ్యర్థుల సంఖ్య 44 మంది అభ్యర్థులు ఉన్నారు. ఒక్కొక్క చోట 16 మించి అభ్యర్థుల ఒకటి ఈవీఎం ఏర్పాటు చేస్తారు. ప్రస్తుతం గజ్వేల్ పరిధిలో ఒక్కొక్క చోట మూడు ఈవీఎంలు అవసరం ఉండవచ్చని ఎన్నికల అధికారులు భావిస్తున్నారు. దీంతో ఓటర్లు కు అధికారులు మరింత అవగాహన కల్పించవలసిన అవసరం ఉంటుంది. గతంలో అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో ఒకేసారి వచ్చినప్పుడు ఓటర్ ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుత పరిస్థితి ఎలా ఉంటుందో అధికార పార్టీకి చెమటలు పడుతున్నాయి చెప్పాలి.

సిద్ది పేట బరిలో 21 మంది

- విత్ డ్రా చేసుకున్న 16 మంది అభ్యర్థులు

నవతెలంగాణ-సిద్ది పేట: సిద్ది పేట అసెంబ్లీ ఎన్నికలలో 21 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఎన్నికలకు 39 మంది నామినేషన్లు వెయ్యగా రెండు నామినేషన్లు రిజెక్టు అయ్యాయి. కాగా 37 మంది పోటీదారుల నామినేషన్లు సరిగా ఉన్నాయని అధికారులు ప్రకటించారు. 15 వరకు నామినేషన్ ఉపసంహరణకు గడువు ఉండగా 16 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. కాగా 21 మంది వ్యక్తులు ఎన్నికల బరిలో నిలిచారు. గత ఎన్నికల కంటే ఈసారి ఎక్కువ మంది బరిలో ఉన్నారు. బీఆర్ఎస్ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే హరీశ్ రావు, కాంగ్రెస్ నుండి పూజల హరికృష్ణ, బీఎస్పీ నుండి చక్రధర్ గౌడ్, బిజెపి నుండి శ్రీకాంత్ రెడ్డి, భారత చైతన్య యువజన పార్టీ నుండి నర్సింహారెడ్డి, ఇండియన్ ప్రజా బంధు పార్టీ నుండి రోమాల బాబు దుర్గయ్య, ఆదాబ్ పార్టీ నుండి నాగరాణి, ధర్మ సమాజ పార్టీ నుండి బాబు, పిల్లి సాయికుమార్ స్వతంత్ర, ఎక్కల దేవి లింగం స్వతంత్ర, ఏటి ఆంజనేయులు స్వతంత్ర, శ్రీకాంత్ స్వాతంత్ర, పోతుగంటి నరసింహారెడ్డి స్వతంత్ర, శ్రీశైలం స్వతంత్ర, సంతోష్ కుమార్ స్వతంత్ర, శంకర్ స్వతంత్ర, పైసా రామకృష్ణ స్వతంత్ర, రజనీకర్ రెడ్డి స్వతంత్ర, ప్రతాప్ రెడ్డి స్వతంత్ర, బర్రె మల్లేశం స్వతంత్ర, వరి కోలు శ్రీనివాస స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో ఉన్నారు.

హుస్నాబాద్ బరిలో 19 మంది

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్:

హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా 37 మంది నామినేషన్ వేశారు. స్క్రూటీలో ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. 34 మంది మిగిలారు. బుధవారం నామినేషన్ ఉపసంహరణ చివరి రోజు కావడంతో 15 మంది అభ్యర్థులు తమ నామినేషన్ ఉపసంహరించుకున్నారు. దీంతో హుస్నాబాద్ బరిలో 19 మంది పోటీలో ఉన్నారు.

దుబ్బాక బరిలో 11 మంది అభ్యర్థులు

నవతెలంగాణ- దుబ్బాక

దుబ్బాక అసెంబ్లీ స్థానానికి 11 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్), దుబ్బాక ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. మొత్తం 22 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా ఏడుగురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. మిగిలిన 15 మంది అభ్యర్థుల్లో బుధవారం 4 గురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారని, బరిలో 11 మంది అభ్యర్థులు నిలిచినట్లు ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ వివరించారు.

నర్సాపూర్ బరిలో 11 మంది అభ్యర్థులు

నవతెలంగాణ నర్సాపూర్

నర్సాపూర్ అసెంబ్లీ స్థానానికి 11 మంది అభ్యర్థులు బరిలో నిలిచారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు తెలిపారు. నర్సాపూర్ అసెంబ్లీ స్థానానికి 16 మంది నామినేషన్ దాఖలు చేయగా మంగళవారం ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. బుధవారం నామినేషన్ ఉపసంహరణ గడువు చివరి రోజు కావడంతో ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులు చిక్కులపల్లి నవీన్, ప్రవీణ్‌రెడ్డి నామినేషన్ ఉపసంహరించుకున్నారు. అయితే ప్రస్తుతం నర్సాపూర్ అసెంబ్లీ స్థానానికి 11 మంది బరిలో నిలిచారు.రి

జహీరాబాద్ బరిలో 22 మంది అభ్యర్థులు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ అసెంబ్లీకి 28మంది నామినేషన్లు దాఖలు కాగా బుధవారం నామినేషన్లను ఆరు మంది విత్ డ్రా చేసుకున్నారు. బరిలో 22 మంది అభ్యర్థులు ఉన్నారు. 22 మందిలో ఒక అభ్యర్థి విడ్రా చేసుకుని వచ్చే సరికి సమయం దాటిపోవడంతో విడ్రా కాలేకపోయారు. తాను టీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా విత్‌డ్రా చేసుకున్నట్లు ప్రకటించారు.

అందోలు బరిలో 18 మంది అభ్యర్థులు

నవతెలంగాణ-జోగిపేట

అందోలు నియోజకవర్గ స్థానానికి 18 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పాండు తెలిపారు. బుధవారం నామినేషన్ల ఉప సంహరణ ఉండడంతో జోగిపేటలోని తహసీల్దార్ కార్యాలయంలో అభ్యర్థులు తమ నామినేషన్లను ఉప సంహరించుకున్నారు. అందోలు అసెంబ్లీ స్థానానికి 22 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా, చంటి అనిల్‌కుమార్ అలియన్స్ డెమెక్రటీ రిఫామ్స్ పార్టీ, పడిగే ఈశ్వరయ్య, బక్క మల్లేశం, సిలారపు త్రిష ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. పోటీలో 18 మంది అభ్యర్థులు ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. వీరిలో 8 మంది అభ్యర్థులు చంటి క్రాంతి కిరణ్ (బీఆర్ఎస్), సీలారపు దామోదర్ రాజనర్సింహ (కాంగ్రెస్), పీ.బాబుమోహన్ (బీజేపీ), ముప్పారం ప్రకాశం (బీఎస్‌పీ), ఎర్రారం దేవదాస్ (భారత చైతన్య యువజన పార్టీ), కాసాల పవన్ (ఇండియా ప్రజాబంధు పార్టీ), గుమ్మడి లక్ష్మణ్ (బహుజన్ ముక్తి పార్టీ), బేగరి అశోక్ (యుగతులసీ పార్టీ)లకు చెందినవారు కాగా, మిగతా 10 మంది అభ్యర్థులు స్వతంత్రులుగా పోటీ చేస్తున్నారు. స్వతంత్రులుగా పోటీ చేస్తున్న వారికి గుర్తులను కూడా కేటాయించినట్లు ఆర్ఓ తెలిపారు.

ఎన్నికల బరిలో 16 మంది అభ్యర్థులు

- 25 మంది అభ్యర్థులకుగాను 9 మంది ఉపసంహరణ

నవ తెలంగాణ - పటాన్ చెరు

పటాన్ చెరు అసెంబ్లీ ఎన్నికల్లో 34 మంది 52 నామినేషన్లు దాఖలు చేశారు. పరిశీలనలో 9 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురి అయ్యాయి. మిగిలిన 25 మంది అభ్యర్థులలో బుధవారం మరో 9 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల బరిలో మొత్తము 16 మంది నిలిచారు. కాటా శ్రీనివాస్‌గౌడ్ (కాంగ్రెస్), గూడెం మహిపాల్ రెడ్డి (బీఆర్ఎస్), జే. మల్లికార్జున్ రావు (సీపీఎం), టి. నందీశ్వర్ గౌడ్ (బీజేపీ), నీలం మధు ముదిరాజ్ (బీఎస్పీ), రాములు రాష్ట్ర సమన్య ప్రజా పార్టీ బ్యాట్ గుర్తు, కర్ర దానయ్య మార్కిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా కెమెరా, దేవయ్య పలాడి సోషలిస్ట్ యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా గ్లాస్ టంబులర్, పద్మారావు ఇంద్ర ప్రజా బంధు పార్టీ ట్రంప్ పెట్ట, బండారు గోవర్ధన సూర్యనారాయణ భారత చైతన్య యువజన పార్టీ గన్న కిసాన్, లక్ష్మణ్ అన్న ధర్మ సమాజ పార్టీ బ్యాటరీ టార్చ్, కాత్యాయని కుంభ (స్వసంత్ర) డైమండ్ , ఖదీర్ మోహినుద్దీన్ (స్వతంత్ర) గ్యాస్ స్టవ్, గణపురం వేణుగోపాల్ (స్వతంత్ర) క్యారం బోర్డు, మాధవి లత (స్వతంత్ర) పుట్ బాల్ , మన్నె రాములు (స్వతంత్ర) రింగ్ గుర్తులతో పోటీలో ఉన్నారు.

భారీ మెజార్టీతో కేసీఆర్‌ని గెలిపిస్తాం



నవతెలంగాణ-గజ్వేల్

మండలంలో 25 గ్రామపంచాయతీలో సీఎం కేసీఆర్‌కు భారీ మెజార్టీ తీసుకొస్తామని గజ్వేల్ మండల పరిషత్ అధ్యక్షురాలు దాసరి అమరావతి, బయ్యారం సర్పంచ్ మద్దూరు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు బెండ మధు అన్నారు. బుధవారం మండలంలోని బయ్యారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎవరు ఎన్ని కట్టు కథలు చెప్పిన ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు అవడం ఖాయమన్నారు. కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గంలో కట్టించిన బిల్డింగ్‌లకు ప్రతిపక్షపార్టీలు భుజు కూడా దులపలేరన్నారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రనికి శ్రీరామ రక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో, జడ్పీటిసి మల్లేశం, ప్యాక్స్ చైర్మన్ వెంకటేష్ గౌ డ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు మద్ది రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్, సర్పంచ్ మద్దూరి శ్రీనివా స్‌రెడ్డి , దయాకర్ రెడ్డి, వెంకట్ నర్సింహారెడ్డి, చిన్న మల్లయ్య, బాస్కర్ రెడ్డి, ఆంజనేయులు, ఎల్లయ్య, కుమార్, మోహన్బాబు, శ్రీనివాస్, శివకుమార్ పాల్గొన్నారు.

మీకు తెలుసా !

సిద్దిపేట నుండి గెలిచిన మంత్రులు

నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్ది పేట నియోజకవర్గం నుంచి గెలపొందిన మదన్‌మోహన్, కేసీఆర్, హరీశ్‌రావు మంత్రి పదవులను చేపట్టారు.

మదన్ మోహన్..



అనంతుల మదన్మోహన్ 1970, 1972, 1978, 1983లో సిద్దిపేట అసెంబ్లీ స్థానం నుంచి మొదటిసారి స్వతంత్ర అభ్యర్థిగా, తర్వాత కాంగ్రెస్ నుంచి గెలుపొందారు. ఆయన సుమారు పది సంవత్సరాల పదవీకాలంలో రెవెన్యూ, ఆరోగ్యం, గనులు, భూగర్భ శాఖ, చట్టం, వాణిజ్య పనుల శాఖ, సాంకేతిక విద్యాశాఖ మంత్రి పదవి చేపట్టారు.

కేసీఆర్ చేపట్టిన పదవులు..



- 1985 నుంచి వరుస విజయాలతో కె.చంద్రశేఖర్‌రావు సిద్దిపేటలో తనకంటూ ఒక ఇమేజ్ సంపాదించారు.
- 1987-88లో రాష్ట్ర మంత్రిగా..
- 1992-93లో పబ్లిక్ అండర్ టేకింగ్ చైర్మన్‌గా..
- 1997-98లో రవాణా శాఖ మంత్రిగా..
- 1999-2001 శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా..
- 2004-2006 కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా..
- 2014-2023 తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి చేపట్టారు.

హరీశ్‌రావు చేపట్టిన పదవులు



వరుసగా ఆరుసార్లు గెలిచి ఏడోసారి సిద్ది పేట ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచారు మంత్రి హరీశ్‌రావు. రాష్ట్రంలోని అత్యధికంగా మెజార్టీ సాధించిన రికార్డు హరీశ్‌రావు పేరు పైనే ఉంది. 2004-2005లో యువజన సర్వీసులు, ప్రింటింగ్ స్టేషన్ శాఖ మంత్రిగా, 2014-2018లో నీటి పారుదల శాఖ, మార్కెటింగ్ శాఖ, శాసనసభ వివరాల శాఖ మంత్రిగా, 2019-2023లో ఆర్థిక శాఖ, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి పదవి చేపట్టారు.

తొగర్పల్లిలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని తోగర్పల్లి గ్రామంలో ఎంపీటీసీ, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఎర్రోళ్ల రవి ఆధ్వర్యంలో బుధవారం గడపగడప ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల గురించి గ్రామ ప్రజలకు వివరించారు. కాబట్టి సీఎం కేసీఆర్‌కు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలన్నారు. అలాగే సంగారెడ్డి గడ్డపై గులాబి జెండా ఎగురవేయాలని.. అందుకు కారు గుర్తుకు ఓటు వేసి చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సంతోష రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ బుచ్చయ్య, సుఖానంద్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పోచయ్య, మాజీ ఎంపిటిసి రాజు, రాములు, మాజీ వార్డ్ మెంబర్ ఆనంద్, కిరణ్, ఎల్లయ్య, అశోక్, దావీదు, ప్రభాకర్ రెడ్డి, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వెల్టూర్, ముబాకర్‌పూర్‌లో చింతా ప్రభాకర్ ప్రచారం



నవతెలంగాణ-సదాశివపేట

మంగళవారం రోజు సాయంత్రం వేళలో మండలంలోని వెల్టూర్, ముబారక్ పూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ సంగారెడ్డి నియోజకవర్గ అభ్యర్థి చింతా ప్రభాకర్ మంగళవారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. కాబట్టి అభివద్ధి, సంక్షేమాన్ని చూసి ఎన్నికల్లో ఆశీర్వదించాలన్నారు. బీఆ ర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్ర మంలో సంగారెడ్డి నియోజకవర్గ కో ఆర్డినేటర్ పట్నం మాణిక్యం, సీడీసీ చైర్మన్ కసాల బుచ్చి రెడ్డి, మైనారిటీ నాయకుడు మొకిమ్ సాబ్, ఎంపీపీ యాదమ్మ కిష్టయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు, వెల్టూర్ సర్పంచ్ పబ్బతి లక్ష్మారెడ్డి, ముబారక్‌పూర్ సర్పంచ్ లక్ష్మి పాల్గొన్నారు

బీఆర్ఎస్‌కు తప్ప వేరే పార్టీలకు స్థానం లేదు



నవతెలంగాణ-గజ్వేల్

సీఎం కేసీఆర్ గత తొమ్మిది సంవత్సరాలుగా గజ్వేల్ నియోజకవకర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, గజ్వేల్‌లో వేరే పార్టీకి స్థానం లేదని గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ యూ.కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాలు కాంగ్రెస్, 20 సంవత్సరాలు టీడీపీ పరిపాలించిందని గజ్వేల్ అభివృద్ధి అనుకున్న స్థాయిలో జరగలేదన్నారు. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ గజ్వేల్ నుంచి పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొందారన్నారు. గజ్వేల్ ప్రాంతాన్ని మోడల్ ప్రాంతంగా తీసుకొని అభివృద్ధి చేసుకుంటామని ఇతర రాష్ట్రాల వారు చెబుతున్నప్పటికి ప్రతిపక్ష పార్టీలు కావాలని రాజకీయం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కే గజ్వేల్ ప్రజల దీవెన ఉంటుందన్నారు.

ఎస్టీయూ మండల నూతన కార్యవర్గం



నవతెలంగాణ-బెజ్జంకి

ఎస్టీయూ మండల నూతన కార్యవర్గ కమిటీ నియామకం చేపట్టినట్టు ఎస్టీయూ జిల్లా ఆర్థిక కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ తెలిపారు. ఎస్టీయూ మండల అధ్యక్షుడిగా నారోజు శంకరాచారి, ప్రధాన కార్యదర్శిగా రామంచ రవీందర్,ఆర్థిక కార్యదర్శిగా ఎండీ షాబుద్దీన్, ఉపాధ్యక్షులుగా రాజమల్లు, సతీష్ కుమార్, కార్యదర్శులుగా వనం రవీందర్, రేణుక, సుచరిత ఎన్నికైనట్టు వడ్లకొండ శ్రీనివాస్ తెలిపారు.

దుబ్బాక అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



నవతెలంగాణ-రాయపోల్
బీఆర్ఎస్, బీజేపీలను దుబ్బాక గడ్డమీద నుంచి తరిమి కొడితేనే దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ దుబ్బాక ఎమ్మె ల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం రాయపోల్ మండ లంలోని అంకిరెడ్డిపల్లి, వీరానగర్, వీరారెడ్డిపల్లి, బేగంపేట్, ఎల్కల్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దుబ్బాక నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే చేతి గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదిం చాలన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు తప్పేట సుధాకర్, బ్లాక్ అధ్యక్షులు కనకయ్య, ఉపాధ్యక్షులు దయాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం, అధికార ప్రతినిధి కృష్ణగౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దయాకర్, ఎన్ఎస్ఈఐ అధ్యక్షులు కరుణాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు యాదగిరి, నాయకులు దుర్గాప్రసాద్, కృష్ణారెడ్డి, భూపతిరావు, లక్ష్మారెడ్డి, గొల్లపల్లి మహేష్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ సారథ్యంలో ఎన్నో పథకాలు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్
పేద బడుగు బలహీన వర్గాల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ సారాధ్యంలో ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని మున్సిపల్ పరిధిలోని 4వార్డు కౌన్సిలర్ పంబాల అర్చన శివకుమార్ అన్నారు. బుధవారం వార్డులలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని అభివృద్ధిలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌కు తగ్గుతుందన్నారు. మూడోసారి అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో సీఎం కేసీఆర్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నవాజ్ మీరా, షరీఫ్, కుర్రె సాయి రెడ్డి, బొగ్గుల సురేష్, తుమ్మ శ్రీనివాస్, రమేష్, మల్లేష్ గౌడ్, సాయి మహేష్, భూమని మల్లేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి



నవతెలంగాణ-మద్దూరు
అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కి ప్రజలు బుద్ధి చెప్పాలని మద్దూరు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశంలు అన్నారు. మద్దూరు మండల కేంద్రంలో పాటు మర్మముల గ్రామాలలో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి తనయుడు అనురాగ్, నియోజకవర్గ మైనార్టీ ఇంచార్జ్ ఖజా ఆరిఫ్‌తో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మంద సుమన్, సర్పంచులు సుందరగిరి స్రవంతి పరశురాములు గౌడ్, నాంపల్లి సవిత చంద్రశేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు దామెర మల్లేశం, కో ఆప్షన్ మెంబర్ ఎండి సిద్ధిక్, మాజీ ఎంపీటీసీ బూరుగు నరసింహులు, మాజీ ఉపసర్పంచ్ నీలబాలకృష్ణ, నాయకులు బోయిని రాంబాబు, బోయిని మనోహర్, రాచకొండ సాయిలు, కోడిపల్లి నరేష్, ఎండి షకిల్, కొమురవెల్లి యాదగిరి పాల్గొన్నారు.

కంటి ముందు కనిపించే నేత హరీశ్‌రావు



నవతెలంగాణ-సిద్దిపేట
కండ్ల ముందు కనిపించే అభివృద్ధి, ప్రతి నిత్యం ప్రజల కోసం ఇంటి ముందు కనిపించే నాయకులు హరిశ్‌రావు అని, ఈసారి మెజార్టీ రికార్డు తిరగి రాద్దామని కౌన్సిలర్ కొండం కవిత సంపత్ రెడ్డి అన్నారు. బుధవారం ఆమె హౌసింగ్ బోర్డ్, చైతన్యపురి కాలనీలలో మహిళలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కరపత్రాలు, సిద్దిపేట అభివృద్ధి మీద రూపొంది ంచిన ప్రగతి పుస్తకాలు పంపిణీ చేశారు. నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న మంత్రిని ఆశీర్వదించాలన్నారు. ఎన్నికల సమయ ంలో వచ్చే ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని, మరోసారి అభివృద్ధికి ఓటు వేద్దామన్నారు.

బీడీ కార్మికులకు పెన్షన్ అందించిన ఘనత సీఎం కేసీఆర్‌ది



నవతెలంగాణ-మద్దూరు
బీడీ కార్మికులతో పాటు అన్ని కులవృత్తులకు పెన్షన్ అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ దేనని మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా చేర్యాల మండలంలోని కమలాయపల్లి, మద్దూరు మండ లంలోని లద్నూరు గ్రామాలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో బీడీ కార్మికులకు పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా మారిందని మూడోసారి కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు పోగుల మమతా బిక్షపతి, వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, సర్పంచులు ఓరుగంటి అంజయ్య,జీడి కంటి సుదర్శన్, ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, వజ్రోజు శంకరాచారి, బొట్టు శంకర్, కొలుపుల రాము పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-సిద్దిపేట
పట్టణ కేంద్రంలోని 37వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి హరీశ్‌రావు తరపున ఇంటింటి ప్రచారాన్ని మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు నిర్వహించారు. వార్డులో ఇంటింటికి కలియతిరుగుతూ సిద్దిపేటలో మంత్రి చేసిన అభివృద్ధిని తెలియజేస్తూ సిద్దిపేట అభివృద్ధిపై ప్రచురించిన కరపత్రాలు, పుస్తకాలను అందజేశారు. మన ఇంటి ముందే అభివృద్ధి, మన కంటి ముందే మన నాయకుడు మంత్రి హరీశ్‌రావు ఉంటారన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సాకి బాల్, లక్ష్మీ, ఆనంద్, పట్టణ కౌన్సిలర్లు, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు కొండం

డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్‌పై అవగాహన

నవతెలంగాణ-మద్దూరు
గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉన్న తపాలా కార్యాలయాల ద్వారా కేంద్ర ప్రభుత్వం పలు రకాల పొదుపు పథకాలు ప్రవేశపెట్టిందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హన్మకొండ పోస్టల్ సుపెరిండెంట్ వి. హన్మంతు కోరారు. బుధవారం మద్దూరు సబ్ పోస్ట్ మాస్టర్ వి.భాస్కర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు భద్రత కూడిన చిన్న మొత్తాల పొదుపు పథకాలు తక్కువ రేటులో ఇన్సూరెన్స్ పథకాలను ఉపయోగించుకోవాలన్నారు. ప్రధానంగా వ్యవసాయ కార్మికులు. గీతా కార్మికులు. హమాలీ వర్కర్లు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా ఈ పథకాలను ఉపయోగించుకొని లబ్ధి పొందాలన్నారు. పోస్టాఫీసులో సేవింగ్ బ్యాంక్ ఖాతా, రికరింగ్ డిపాజిట్ ఖాతా, టర్మ్ డిపాజిట్ ఖాతా, మహిళ సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్ కిసాన్ వికాస్ పత్రం గురించి ప్రధానంగా 10 సంవత్సరాలలోపు బాలికలకు సుకన్య సమృద్ధి ఖాతాలను ఉపయోగించుకొని బాలికల భవిష్యత్తుకు



బంగారు బాట వేయాలన్నారు. ప్రతి ఇంట్లో కేవలం ప్రతి సంవత్సరానికి 400 రూపాయలతో 10 లక్షల రూపాయల భీమా సదుపాయం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మంగరాజు, జనగామ అసిస్టెంట్ పోస్టల్ సుపెరిండెంట్ మూల రమాదేవి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకన్న, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, చేర్యాల సబ్ పోస్ట్ మాస్టర్లు ప్రసాద్ బాబు, సత్తయ్య, మహేందర్, పోస్టల్ సిబ్బంది మల్లారెడ్డి, బిక్షపతి పాల్గొన్నారు.

గజ్వేల్‌లో విస్తృతంగా వాహనాల తనిఖీ

- రూ.1 లక్ష 5 వేలు రికవరీ
- ఏసీపీ ఎం.రమేష్

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్
ఎన్నికల కోడ్ ఉల్లంగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ ఏసీపీ మడత రమేష్ అన్నారు. బుధవారం ఎన్నికల భద్రతలో భాగంగా మున్సిపల్ పరిధిలోని చెక్ పోస్టలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఉదయం తెల్లవారు జామున గజ్వేల్ పట్టణ పరిసర ప్రాంతాల్లో 9 ప్రాంతాలలో వాహనాలు తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ తనిఖీల్లో ఎలాంటి ఆధారాలు లేని రూ.1 లక్ష 5 వేలు సీజ్ చేశామన్నారు. ఎలక్షన్ కోడ్ అమల్లో



ఉన్నందున ఎవరైనా ప్రజలు, వ్యాపారస్తులు డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు వాటికి సంబంధించిన ఆధారాలు తప్పకుండా వెంబడి ఉంచుకోవాలన్నారు. ప్రజలు 50 వేలకు మించి డబ్బులు తీసుకువెళ్లే అవసరం వస్తే ఆధారాలతో వెళ్లాలన్నారు. పోలీస్ భద్రత ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారన్నారు. నియోజకవర్గం మొత్తం పోలీస్ నిఘాలో ఉందన్నారు. వాహనాల తనిఖీలలో సీఐ జాన్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ తిరుపతి పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయభేరి సభకు తరలిన కార్యకర్తలు

నవతెలంగాణ-మద్దూరు: జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ విజయభేరి సభకు మద్దూరు, దూల్మిట్ట, మండలాల నుంచి మద్దూరు జడ్పిటిసి గిరి కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగిరేసేందుకు జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి గెలుపు కోసం నిర్వహించిన విజయభేరి సభకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి వస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అమరవీరుల త్యాగాలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక కేసీఆర్ రాష్ట్రంలో నిజాం రజాకార్ల పాలన సాగిస్తున్నారన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్, కూకట్ల



బాలరాజు యాదవ్, ఎంపీటీసీ నంకు, ఇర్రి రాజేశ్వర్ రెడ్డి, మద్దూరు మండల ఇంచార్జ్ ఇట్టబోయిన కనక చంద్రం, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి, మాజీ సర్పంచులు మేక మల్లేశం, శివయ్య గౌడ్, ముక్తార్ అహ్మద్ ,మండల నాయకులు బూరుగు రాజు కామిడీ రమణారెడ్డి, చేర్యాల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండి తాజ్ మహమ్మద్, ఉప సర్పంచ్ ఎండి ఆరిఫ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎఫ్ఎం షౌకత్ అలీ, రాచకొండ ఉప్పలయ్య, కంఠరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎండి పసి బాయ్, ఎండి నవీద్ పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను పెన్షనర్లు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సిద్దిపేట : బ్యాంకు సేవలను పెన్షనర్లు సద్వినియోగం చేసుకోవాలనీ ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ అరుణ్ జ్యోతి కోరారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఎస్‌బీఐ ద్వారా ప్రభుత్వ పెన్షనర్లకు అందజేస్తున్న వివిధ సౌకర్యాలను, పథకాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెన్షన్ లోన్స్, బ్యాంకు కల్పిస్తున్న ఇతర సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అమ్మన చంద్రారెడ్డి మాట్లాడుతూ తాము ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను బ్యాంకు వారికి



సవివరంగా వివరించారు. వారు సానుకులంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మోహిన్ పురా బ్రాంచ్ మేనేజర్ మంజిత్ కౌర్, కృష్ణ, కనకయ్య, కార్యదర్శి ఆర్. రాజిరెడ్డి, జి.మహంకాళి, ఎ.రాములు, ఎ.భూంరెడ్డి, వి.గాల్ రెడ్డి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-మద్దూరు
మండలంలోని లద్నూరు గ్రామానికి చెందిన శనిగరం సత్తవ్వ, చేర్యాల మండలం అర్జునపట్ల గ్రామానికి చెందిన షాదుల్లా పాషా తల్లి మృతి చెందడంతో మృతుల కుటుంబాలను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి తనయుడు పల్లా అనురాగ్, మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డితో కలిసి పరామర్శించి వేరువేరుగా రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా శనిగరం సత్తమ్మ, కుటుంబానికి మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి తన సొంతంగా రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, సర్పంచులు భీమ్ రెడ్డి మధుసూదన్ రెడ్డి, జీడికంటి సుదర్శన్, ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, ఉప సర్పంచ్ బెడద కుమారస్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు నంద శ్రీనివాస్, యూత్ మండలాధ్యక్షుడు గూడా రవీందర్ రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ్ పాకాల కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

అత్యున్నత ప్రమాణాల పాలన కావాలి



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్
రాష్ట్రంలోని ప్రజలకు అత్యున్న త ప్రమాణాల పాలన కావాల ని, మార్పు కోసం ఎదురుచూస్తున్నారని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ వ్యవస్థాపకులు సదానందరెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ ఐఓసి బిల్డింగ్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పీపుల్స్ పార్టీ గజ్వేల్, పటన్ చేరు, ఇబ్రహీంపట్నంలో పోటీలో ఉందన్నారు. గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానన్నారు. ప్రజలందరికీ అత్యున్నత ప్రమాణాలు ఉన్న ఉచిత వైద్యాన్ని అందించడమే పార్టీ లక్ష్యమన్నారు. నిరుద్యోగ సమస్య నుంచి బయటపడేసేందుకు పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ తన వంతు ప్రయత్నం చేస్తున్నామన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ-మర్కుక్
మండల పరిధిలోని అంగడికిష్టాపూర్, ఎర్రవల్లి, శివారు వెంకటపూర్ గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను అడిషనల్ పీడీ రవీందర్, వ్యవసాయాదికారి నాగేందర్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం కిరణ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వరి మద్దతు ధర మొదటి గ్రేడ్ 2203, సాధారణ గ్రేడ్ 2183 కల్పిస్తుందన్నారు. రైతు వరి ధాన్యాన్ని కల్లాల దగ్గరనే అరబెట్టుకుని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిసిలు కవిత, రమేష్, ఏఈవోలు రజని కాంత్, విష్ణు, మహిళ సంఘాల సభ్యులు దివ్య, అనిత, బాలమణి, కవిత, నర్సమ్మ తదితరులున్నారు.

పోలీస్ శిక్షణా కేంద్రంలో మెస్ టెండర్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా పోలీసు శిక్షణా కేంద్రంలో ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్లకు మెస్(భోజనశాల) నడిపేందుకు టెండర్స్‌ను ఆహ్వానిస్తున్నట్టు అడిషనల్ ఎస్పీ డిటిసి బి.రాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమారుగా 9 నెలల కాలానికి సుమారు 232 ట్రైనీ పోలీసు కానిస్టేబుళ్ల శిక్షణ కోసం మెస్ నడిపాల్సి ఉంటుందని ప్రకటనలో పేర్కొన్నారు. ఔత్సాహికులు రూ. 500 చెల్లించి బిడ్‌లో పాల్గొనాలన్నారు. టెండర్ పత్రాల అమ్మకం నేటి ఉదయం 10:30 నుండి ఈనెల 23 సాయంత్రం 4:00 వరకు ఉంటుందన్నారు. బిడ్ దాఖలుకు ఈనెల 27న సాయంత్రం 5:00 గం వరకు సమయం ఉంటుందని.. ప్రీ క్వాలిఫికేషన్ 28న ఉదయం 10:30 గంటలకు ఉంటుందన్నారు. అలాగే సాంకేతిక స్పెసిఫికేషన్ తేదీ డిసెంబర్ 1న ఉదయం 11:00 లకు, ధర బిడ్ తెరిచే తేదీ డిసెంబర్ 5న ఉదయం 11:00గంటల వరకు ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 8712656703, 8328451992 నెంబర్లను సంప్రదించాలన్నారు.



చంద్రశేఖర్ కోసం సతీమణి, కూతురు ప్రచారం

నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని మల్చేల్మా, శేఖపూర్ గ్రామాల్లో మాజీ మంత్రి, జహీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఎ.చంద్రశేఖర్ తరపున ఆయన సతీమణి ప్రమీల, కూతురు బిందు ప్రియ బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను వివరిస్తూ.. చేయి గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

అక్రమంగా సాగు చేస్తున్న గంజాయి పట్టివేత

- 12 కిలోల గంజాయి (3 మొక్కలు) స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎస్పీ రూపేష్ కుమార్



నవతెలంగాణ-సంగారెడ్డి

హద్నూర్ పోలీసు స్టేషన్ పరిధిలో అక్రమంగా సాగు చేస్తున్న గంజాయి మొక్కలను స్పెషల్ టాస్క్‌ఫోర్స్ టీం పట్టుకున్నారు. మూడు మొక్కలు మొత్తంగా 12 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న వివిధ రకాల చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు స్పెషల్ టాస్క్‌ఫోర్స్ టీంలను ఏర్పాటు చేసి.. విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తున్నామన్నారు. అయితే హద్నూర్ పోలీసు స్టేషన్ పరిధిలో గల డప్పూర్ గ్రామంలో ఫక్రుద్దీన్ అనే వ్యక్తి తన చెరకు తోట మధ్యలో మిశ్రమ పంటగా గంజాయిని అక్రమంగా సాగు చేస్తున్నాడని నమ్మదగిన సమాచారం వచ్చింది. దాంతో అతడి వ్యవసాయ పొలంపై దాడి చేసి.. పరిశీలించగా 12 కిలోల బరువు గల 3 గంజాయి మొక్కలను లభ్యమయ్యాయని ఎస్పీ తెలిపారు. భూ యజమానితో సహ 3 గంజాయి మొక్కలను హద్నూర్ పోలీసు స్టేషన్‌కు తరలించామన్నారు. ప్రభుత్వం నిషేధించిన గంజాయిని రైతులు అక్రమ సాగు, నిలువ, రవాణా చేస్తే.. చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఆ వ్యవసాయ భూమిని సీజ్ చేసి తహశీల్దార్‌కు అప్పజెబుతామన్నారు. ఇలాగే పలుమార్లు రిపీట్ చేస్తే పీడీయాక్ట్ నమోదు చేస్తామన్నారు.

అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటు వేయండి



నవతెలంగాణ-సదాశివపేట

అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓటు వేయాలని సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. సదాశివపేట పట్టణంలోని 2,3,4,15,16,17, 18,19,20 వార్డుల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నేతృత్వంలో చెప్పినవన్నీ చేస్తున్నామని, ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామన్నారు. తెలంగాణలో ప్రజలు మళ్లీ కేసీఆర్‌ను సీఎంగా చూసేందుకు ఉత్సాహం చూపుతున్నారన్నారు. ప్రజలు ఓటును వృథా చేసుకో కూడ దని అభివృద్ధి చేసే వారికి మాత్రమే ఓటు వేయాలని కోరా రు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతా గోపా ల్, సీడీసీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ ప్రస్తుత కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, కౌన్సిలర్లు చౌదరి ప్రకాష్ ఇంద్ర మోహన్ గౌడ్, శివ నసీర్, విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వాహనం తనిఖీ..

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్‌చెరు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వాహనాన్ని ఎన్నికల అధికారులు బుధవారం మధ్యాహ్నం పటాన్‌చెరు పట్టణంలోని టోల్‌గేట్ వద్ద తనిఖీ చేశారు. కాగా అందుకు ఎమ్మెల్యే అధికా రులకు సహకరించి, తనిఖీలు పూర్తి అయ్యే వరకు వేచి ఉన్నారు. ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియలో భాగంగా తనిఖీలు సాధారణం అని వారికి సహకరించాల్సిన బాధ్యత మనపై ఉన్నదని ఎమ్మెల్యే చెప్పారు. అనంతరం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-న్యాల్కల్



బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకా లకు ఆకర్షితులై ఇతర పార్టీల వారు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ స్‌లో చేరుతున్నారని జహీరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్య ర్థి, డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్‌లు అన్నారు. మండలంలోని మామిడ్గి గ్రామంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నరోత్తం, పార్టీ మండల నాయ కులతో కలిసి బుధవారం ఎన్ని కల ప్రచారాన్ని నిర్వ హించారు. ముందుగా గ్రామానికి చెందిన సంతోష్ కుమార్ పాటిల్, విశ్వనాథ్ పాటిల్, అశోక్, భారతమ్మ, గణపతి, పరమేష్, బక్కప్ప తోపాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమని.. కాబట్టి మళ్లీమారు కారు గుర్తుకే ఓటేసి గెలిపి ంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండలాధ్యక్షులు రవీందర్, నాయకులు భాస్కర్, నరసి ంహారెడ్డి, గౌసోద్దీన్, పాండు రంగారావు పాటిల్, సర్పంచులు చంద్రప్ప, నిరంజన్ రెడ్డి, మామిడిగి శరణయ్య స్వామి, తుక్కారెడ్డి, మాణిక్‌రెడ్డి, మల్లయ్య స్వామి , ముంగి షకీల్, వినోద్ తదితరులు ఉన్నారు.

విస్తృతంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ప్రచారం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్ మండలంలోని చాప్ట-కే, అనంతసాగర్, నిజాంపేట్ మండలంలోని రేలమడుగు గ్రామాల్లో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డిలు బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వారికి గ్రామస్తులు పూలమాల, ధ్వజమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 60 ఏండ్ల పాలనలో నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిపిందని.. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలోనే ఇక్కడ కనీవిని ఎరుగని స్థాయిలో అభివృద్ధి చేసి చూపించిందన్నారు. తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. కాబట్టి అభివృద్ధిని చూసి ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మరోమారు బీఆర్ఎస్ ప్రభుత్వాన్నే ఆదరించాలన్నారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ ఉపాధ్యక్షులు కుమ్మరి పరమేష్,ఎంపీపీ తనయులు రమేష్ చౌహాన్, సర్పంచ్ సంగమ్మ సంగప్ప, శేరితాండా సర్పంచ్ నెహ్రూ నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, వార్డ్ సభ్యులు తుకారాం రెడ్డి, నవనాథ్, వినోద్, నాయకులు అనంత రెడ్డి,ప్రతాప్ రెడ్డి, విఠల్‌రెడ్డి, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి



నవతెలంగాణ-జిన్నారం

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్ అన్నారు. మండలం పరిధిలోని ఊట్ల జిన్నారంతో పాటు వివిధ గ్రామాల్లో పార్టీ మండలాధ్యక్షుడు రాజేష్ శ్రీనివాస్ రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు గంగు రమేష్, సర్పంచ్ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ శివరాజ్ బృందంతో కలిసి బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే జీఎంఆర్‌ను ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వెంకట్రామిరెడ్డి శివరాజ్, జిన్నారం మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి గంగు భిక్షపతి, నీల మోహన్ టెంట్ శ్రీనివాస్ యాదవ్, మంద రమేష్, అనిల్ రెడ్డి, గోపగోని శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, జీతాచారి, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఖేడ్‌లో బీఆర్ఎస్ యువ సమ్మేళనం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ పట్టణంలోని కింగ్స్ ప్యాలస్ ఫంక్షన్ హాల్లో బీఆర్ఎస్ యువ సమ్మేళనం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువనేత మహారెడ్డి రోషన్ రెడ్డి మాట్లాడుతూ.. ముసుగు దొంగలు మన గ్రామాల్లోకి వస్తున్నారని.. వారికి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలన్నారు. యువ మహిళా నాయకురాలు మహారెడ్డి శ్రేయారెడ్డి మాట్లాడుతూ.. నాటికి.. నేటికీ మన ప్రాంతంలో జరిగిన అభివృద్ధిలో మార్పును యువత గమనించాలన్నారు. అభివృద్ధిలో నారాయణఖేడ్ అగ్రగామిగా ఉందని భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య యువత, బీఆర్ఎస్వీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-న్యాల్‌కల్



కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే అధికారం సాధ్యమవుతుందని ఆ పార్టీ జహీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని హుస్సేన్ నగర్, చీకుర్తి, చల్కి, ముర్తుజాపూర్, రాఘవపూర్, మరియంపూర్ గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే.. 80 శాతం స్థానికులకు ఉద్యోగాలు ఇప్పిస్తామన్నారు. ప్రస్తుతం జహీరాబాద్‌లో కొనసాగుతున్న కంపెనీలన్ని కాంగ్రెస్ హయాంలో ఏర్పాటు చేసినవే అని అన్నారు. చేయి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బి.శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, మెటల్‌కుంట తిరుపతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చాల్కి రాజేష్, జనార్దన్ రెడ్డి, రాఘవపూర్ రాములు సేట్, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సమావేశం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బుధవారం సీపీఐ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని యన్.ఆనంద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆ పార్టీ రాష్ట్ర నాయకులు వి.ప్రకాష్ రావ్, జిల్లా కార్యదర్శి జలాలుద్దీన్ హాజరై మాట్లాడారు. 'నియంత పాలన ఓడిద్దాం.. ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దాం' అన్నారు. అందుకు చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కార్యవర్గ వజీర్ బేగ్, రుబీనా బేగం, సునీత, సిహెచ్ అశోక్, అషు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-జోగిపేట



జోగిపేటలోని 18,19 వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ.. కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్ భారతి, బీఆర్ఎస్ నాయకులు శివ శేఖర్, రామ గౌడ్, వెంకటేశం, శ్రీధర్, లక్ష్మణ్, గోపి, అనిల్, రవీందర్ గౌడ్, తుపాకుల సునీల్ కుమార్, శంకర్, మహేష్ యాదవ్, నాగరాజు, అశోక్, మల్లేశం, గోరీ, ఫైజల్, ఖలీల్ పాల్గొన్నారు.

నేడు పటాన్‌చెరుకు మంత్రి హరీశ్‌రావు రాక

నవతెలంగాణ-పటాన్‌చెరు



వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు నేడు(గురువారం) పటాన్‌చెరులో జరిగే కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని ఇస్నాపూర్ చౌరస్తాలో జరిగే ఏర్పాట్లను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి బుధవారం సాయంత్రం ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు.



న్యాల్కల్ : ఎన్నికల ప్రచార ఆశీర్వాద సభలో భాగంగా మండలంలోని హద న్నూర్ గ్రామానికి నేడు మంత్రి హరీశ్ రావు రానున్నారని పార్టీ మండలా ధ్యక్షులు రవీందర్ తెలిపారు. నేటి ఉదయం 9.30 గంటలకు మంత్రి హద్నూర్‌కు చేరుకుంటా రన్నారు. కాబట్టి మండలంలోని పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకోసం బీఆర్ఎస్ గ్రామ నాయకులు మాతంశెట్టి ప్రవీణ్, ఉపసర్పంచ్ షబ్బీర్ ఖాన్ ఏర్పాట్లు పూర్తి చేశారన్నారు.



వెంకట్రావుపేటలో ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ప్రచారం

నవతెలంగాణ-వట్‌పల్లి

అల్లాదుర్గ్ మండలంలోని వెంకట్రావుపేటలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టో, హామీల గురించి ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పా రైల్వే బోర్డు మెంబర్ కాశీనాథ్, బీఆర్ఎస్ అల్లాదుర్గ్ మండల నాయకులు, వెంకట్రావు పేట ఎంపీటీసీ సాయికుమార్, అల్లదుర్గ్ మండల బీఆరెస్ ముఖ్య నాయకులు రమేష్, నర్సింలు, సాయిలు, రాములు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మునిపల్లి



జోగిపేటలో రేపు(శుక్రవారం) జరగనున్న మైనార్టీ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మునిపల్లి మండల బీఆర్ఎస్ మైనార్టీ ఉపాధ్య క్షులు ఇంతియాజ్, మగ్గంపల్లి గ్రామశాఖ అధ్యక్షులు జంషీద్ పటేల్ పిలుపునిచ్చారు. జోగిపేట్‌లోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో జరగనున్న ఈ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమ్మూద్ అలీ పాల్గొంటారన్నారు. కాబట్టి మండల మైనార్టీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలే క్రాంతి అన్నను గెలిపిస్తాయి



నవతెలంగాణ-మునిపల్లి

అధికార పార్టీ చేసిన సంక్షేమ అభివృద్ధి, పథకాలే రెండోసారి ఎమ్మెల్యేగా చంటి క్రాంతి కిరణ్‌ను గెలిపిస్తాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతార సాయికుమార్ అన్నారు. మునిపల్లి మండలంలోని గార్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి వివరించడం జరిగింది, కారు గుర్తు కు ఓటు వేసి ఎమ్మెల్యేగా క్రాంతి కిరణ్ గెలిపించుకొని మండలన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు ఈ ప్రచారం లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ సినియర్ పార్టీ ఉపాధ్యక్షుడు గడ్డం బాస్కర్,నాయకుడు శివశంకర్, నగేశ్, డాక్టర్ సుల్తాన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-కొమురవెల్లి



మండలంలోని మర్రిముచ్చాల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయురాలిగా భార్గవి, డీఈవోగా ఆనంద జోషి, డిప్యూటీ డీఈఓగా సిద్ధార్థ, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు వ్యవహరిం చారు. అనంతరం సమావేశాన్ని ఏర్పాటు చేసి.. గెలుపొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు రవి, ఉపాధ్యా యులు అంజయ్య, భూపతిరెడ్డి, చింతల కనకయ్య, విజయలక్ష్మి, ప్రమోదిని, శారదలు బహుమతులు అందజేశారు.

సీపీఐ(ఎం)కు ఒక్క అవకాశం ఇవ్వండి

అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం

- సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్‌చెరు నియోజకవర్గం సమస్యలకు నిలయంగా మారిందని.. ఒక్కసారి సీపీఐ(ఎం)కు అవకాశం ఇస్తే.. సమస్యలను పరిష్కరించి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తామని ఆ పార్టీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య అన్నారు. పటాన్‌చెరు సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లికార్జున్‌ను గెలిపించాలని కోరుతూ మండలం లోని ఇస్నా పూ ర్, దత్తాత్రేయ నగర్, ప్రముక్ నగర్ తదితర కాలనీల్లో బుధవారం విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గం సమస్యలకు నిలయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు, ఇండ్లు, ఇళ్ల స్థలాలు, వలస కార్మికుల సమస్యలు, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు ఎక్కడివక్కడే ఉన్నాయన్నారు. సమస్యలు పరిష్కారం కావాలంటే సీపీఐ(ఎం)ను గెలిపించాలని కోరారు. ఈ నియోజ కవర్గంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ లేదని, డిగ్రీ కాలేజీలు ఇంకా కావాలని, పాలిటెక్నిక్ కళాశాల లేదని, ఐటిఐ మరోటి కావాలన్నారు. పాశ మైలారం, ఇస్నాపూర్, చిట్కుల్ ,పటాన్ చెరు, సుల్తాన్ పూర్, బొల్లారం, కాజీ పల్లి గడ్డపోతారం, అనేక ప్రాంతాల్లో కాలుష్య సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని ప్రజానికానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగేశ్వరరావు, ప్రవీణ్ కుమార్, నాగ ప్రసాద్, ఏడుకొండలు, మల్లేష్, లకన్, మహేశ్వర్‌రెడ్డి, సోమన్న, రాములు,శంకర్ పాల్గొన్నారు.

సుల్తాన్‌పూర్‌లో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-అమీన్‌పూర్

నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మల్లికార్జున్ గెలిపించాలని కోరుతూ మండలంలోని సుల్తాన్‌పూర్‌లో ఆ పార్టీ నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సుత్తి కొడవలి చుక్క గుర్తుపై ఓటు వేసి మల్లికార్జున్‌కు భారీ విజయాన్ని అందించాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు నర్సింహారెడ్డి, అమీన్పూర్ మండల నాయకులు, సీఐటీయూ నాయకులు, సుల్తాన్ పూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





మల్లికార్జున్‌కు ప్రజల ఆదరణ..

నవతెలంగాణ-రామచంద్రాపురం

పటాన్చెరు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లికార్జున్‌కు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తున్నదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాయిలు అన్నారు. రామచంద్రాపురంలోని కాకతీ యనగర్, సాయినగర్, మయూరినగర్, జ్యోతి నగర్, అశోక్‌నగర్‌లో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సమస్యల పరిష్కారానికి ప్రజల, కార్మికుల గొంతును అసెంబ్లీలో మల్లికార్జున్ వినిపిస్తారని.. కాబట్టి ఆయన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్, బాబురావు, సురేష్, చంద్రయ్య, మల్లారెడ్డి, లీయకత్ అలీ, మహేష్, సత్యరాజు, త్రిమూర్తులు, నాగభూషణం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



బూర్జువా పార్టీలను ఓడించాలి..

- పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాణిక్

దోపిడి దారులకు కొమ్ము కాసే బూర్జువా పార్టీలను ఓడించి ప్రజల పక్షాన నిరంతరం పోరాడే సీపీఐ(ఎం)ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. పార్టీ అభ్యర్థి జొన్నలగడ్డ మల్లికార్జున్‌ను గెలిపించాలని పటాన్‌చెరు పట్టణంలోని మార్క్స్ నగర్, గౌతం నగర్ కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యాదగిరిలు మాట్లాడుతూ.. ఎన్నికలప్పుడే పార్టీలు ఓట్ల కోసం ప్రజల దగ్గరికి వస్తాయని.. కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు దండుకునే ప్రయత్నం చేసాయన్నారు. కానీ సీపీఐ(ఎం) మాత్రం నిత్యం ప్రజల పక్షాన నిలబడి.. సమస్యల పరిష్కారానికి పోరాడుతుందన్నారు. కాబట్టి ఆ పార్టీ అభ్యర్థి మల్లికార్జున్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, సీఐటీయూ నాయకులు జైజ్ కుమార్, అర్జున్, ఎస్ ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మహేష్, నాయకులు హరిష్, విష్ణు, బాలమణి, గీత, వాణి, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వోద్యోగానికి రాజీనామా చేసి..

'దామోదర్' వెంట రాజకీయాల్లోకి..

- రాష్ట్రంలోనే అతిచిన్న వయస్సులో కాంగ్రెస్ అభ్యర్థికి ఎలక్షన్ ఏజెంట్‌గా నియామకం
- ఆయనే జోగిపేటకు చెందిన డా.వీరన్న

నవతెలంగాణ-జోగిపేట



కాంగ్రెస్ పార్టీ అంటే వారి కుటుంబానికి ఎంతో అమితమైన ప్రీతి. అందులో దామోదర రాజనర్సింహ కుటుంబం అంటే మరింత ప్రేమాభిమానాలు. ఈ నేపథ్యంలోనే దామోదర్ రాజనర్సింహ స్ఫూర్తితో ప్రభుత్వ ఉద్యోగం వదిలి.. రాజకీయాల బాట పట్టాడు. ఆయనే అందోల్ నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట పట్టణానికి చెందిన డాక్టర్ అద్దంకి వీరన్న. రాష్ట్ర ప్రభుత్వ వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాన్ని ఆయన తృణప్రాయంగా రాజీనామా చేసి.. నేడు కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్నాడు.

అందోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహకు కీ.శే అద్దంకి విద్యాసాగర్ అత్యంత సన్నిహితుడు. దామోదర్ రాజనర్సింహకు ఆయన నమ్మకమైన, ముఖ్యమైన వ్యక్తిగా ఉండేవారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో కీలకంగా వ్యవహరించేవారు. అయితే కొన్నేండ్ల క్రితం విద్యాసాగర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆ సమయంలో దామోదర రాజనర్సింహ కుటుంబం అద్దంకి కుటుంబానికి అండగా నిలిచింది. చిన్నప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీపై అమితమైన మక్కువను పెంచుకున్న విద్యాసాగర్ పెద్దకొడుకు అద్దంకి వీరన్న.. దామోదర రాజనర్సింహకు అత్యంత సన్నిహితుడిగా ఎదిగారు. ఈ క్రమంలోనే ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని పూర్తిస్థాయి రాజకీయాల్లోకి అరంగేట్రం చేశారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా..

రాష్ట్ర ప్రభుత్వ వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ అద్దంకి వీరన్న.. కాంగ్రెస్ పార్టీలో పూర్తిసాయిలో పనిచేస్తూ ఉద్యోగానికి రాజీనామా చేశారు.

కరోనా సమయంలో ఉచిత సేవలు..

కరోనా 1, 2 విడతల్లో కరోనా బారిన పడిన ఎంతోమందికి ఆయన ఉచితంగా వైద్య చికిత్సలు చేశారు. అందోలు నియోజకవర్గంతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన వారికి కూడా తన సహాయ సహకారాలను అందించారు. హైదరాబాదులోని ప్రభుత ఆస్పత్రిలో సేవలను అందిస్తూనే.. ప్రైవేటు ఆసుపత్రిలో కూడా ఎంతోమందికి తక్కువ ఛార్జీలతో వైద్య సేవలు అందించారు. కొంతమందికి ఫోన్ల ద్వారానే కోవిడ్‌కి సంబంధించిన నివారణ చర్యలను సూచనలు సలహాలు చేశారు. దీంతో ఎంతోమంది హృదయాల్లో మంచి పేరు ప్రతిష్టలు వచ్చాయి. తనకు తోచిన విధంగా ప్రతీ ఒక్కరికి సాయం చేస్తూ వస్తున్నారు.



నేను విద్యార్థిగా ఉన్న సమయంలో నా తండ్రి అద్దంకి విద్యాసాగర్ అకస్మాత్తుగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆ సమయంలో

రాజనర్సింహ కుటుంబం అంటే అభిమానం...

దామోదర రాజనర్సింహ కుటుంబం మా కుటుంబానికి ఎంతో అండగా నిలిచింది. అప్పటినుంచి దామోదర రాజనర్సింహ కుటుంబం అంటే మాకు ఎంతో అభిమానం. ఆ అభిమానమే ఇప్పుడు ఆయనకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించింది.

- డాక్టర్ అద్దంకి వీరన్న

గీతం స్కాలర్ మాధవికి పీహెచ్‌డీ

నవతెలంగాణ-పటాన్‌చెరు



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లోని ఫార్మసీ విభాగం పరిశోధక విద్యార్థిని ఎం.మాధవిని డాక్టరేట్ వరించింది. 'యాంటీ ఆర్థరెటిక్ ఏజెంట్లతో కూడిన నానోస్పాంజెస్ ఆధారిత ఓరల్ ఫార్ములేషన్ సూత్రీకరణ, మూల్యాంకనం' అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. నోటి ద్వారా తీసుకునే ఔషధ ద్రావణీయతను పెంచి, కడుపులో ఆమ్ల వాతావరణం నుంచి ఔషధ అణువులను రక్షించడంతో పాటు ఔషధ విడుదలను నియంత్రించేలా ఈ పరిశోధన సాగినట్టు తెలిపారు. మాధవి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్‌డి పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం,హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ డీన్. ప్రొఫెసర్ జగత్తరణ్ దాస్, విశాఖపట్నం ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.రాజా, విశిష్ట ఆచార్యుడు ప్రొఫెసర్ పోడూరి రామారావు, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు ఈ సందర్భంగా ఆమెను అభినందించారు.

ప్రభాకర్‌రెడ్డికే పట్టం కట్టండి



నవతెలంగాణ-దుబ్బాక
మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికే పట్టం కట్టాలని దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి కోరారు. సీఎం కేసీఆర్ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి దుబ్బాక ప్రజలు నీరాజనం పడుతున్నారన్నారు. బుధవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని 18వ వార్డులో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు తుమ్మ భానుచందర్, గోనె మధు, పండు పలువురున్నారు.

రెండో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా లింగాల శ్రీనివాస్



నవతెలంగాణ-బెజ్జంకి
మండల కేంద్రానికి చెందిన లింగాల శ్రీనివాస్ రెండో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నియామకమై య్యారు. బుధవారం మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ జిల్లాధ్యక్షుడు మానకొండూర్ నియోజకవర్గ అభ్యర్థి కవంపల్లి సత్యనారాయణ హాజరై లింగాల శ్రీనివాస్‌కు నియామక పత్రం అందజేశారు. తనపై నమ్మకంతో రెండో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షు లుగా నియమించిన కవ్వంపల్లి సత్యనారాయణ గెలుపునకు శాయశక్తుల కృషి చేస్తానన్నారు. నాయకులు ఒగ్గు దామోదర్, రత్నాకర్ రెడ్డి, మంకాల ప్రవీణ్, శానగొండ శరత్, సోమ రామిరెడ్డి, మెట్ట నాగరాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్
నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీల నుంచి ఎమ్మెల్యే సతీష్ కుమార్ సమ క్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అక్కన్నపేట మండలం గుబ్బడి గ్రామం నుంచి 20 మంది, చిగురు మామిడి మండలం ఇందుర్తి గ్రామ ం నుంచి 30మంది యువకులు బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమా ర్ నాయకత్వాన్ని బలపరుస్తూ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మె ల్యే సతీష్ కుమార్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలకు ఆకర్షి తులై యువకులు, మహిళలు, నాయకులు పెద్ద ఎత్తునపార్టీలో చేరుతున్నారన్నారు.

సతీష్ అన్నకే మా మద్దతు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్
బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్‌కు తమ పూర్తి మద్దతు ఉంటుందని హమాలి సంఘాల నాయకులు మద్దతు ప్రకటించారు. పట్టణ పరిధిలోని అంబేద్కర్ హమాలీ సంఘం, ఆదర్శ హమాలీ సంఘం, ఎన్టీఆర్ హమాలీ సంఘం కార్మికులు సతీష్ కుమార్ గెలుపుకు కృషి చేస్తూ, భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ హమాలీలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

కేసీఆర్ సర్కార్ హ్యాట్రిక్ పక్కా

దుబ్బాక లో కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయం



నవ తెలంగాణ- దుబ్బాక
కేసీఆర్ సర్కార్ హ్యాట్రిక్ పక్కా అని, దుబ్బాకలో కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయమని 17 వార్డు కౌన్సిలర్ పులిగారి కల్పన ఎల్లం స్పష్టం చేశారు. బుధవా రం దుబ్బాక పట్టణ కేంద్రంలోని 17 వార్డులో ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ దుబ్బాక మున్సిపల్ ఇంచార్జి గుండు భూపేష్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను, కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాల న్నారు. మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎండి.ఆసిఫ్, ఆసస్వామి, మహిళా నాయకురాలు గంట్యాల వీణ, బీఆర్ఎస్ నాయకులు రాజమౌళి, ఎల్లారె డ్డి, బాపురెడ్డి, కంచర్ల స్వామి, పెంటం అనిల్, ప్రశాంత్, భాను పాల్గొన్నారు.

నేటి నుంచి ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ ప్రవేశాలు

నవతెలంగాణ-నంగునూరు
ఓపెన్ స్కూల్ విద్యా విధానంలో పది, ఇంటర్‌కు ప్రస్తుత విద్యా సంవత్సరకు ప్రవేశం పొందుటకు నేటి నుంచి 30వ తేదీ వరకు అవకాశం ఉందని మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి, నంగునూరు ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ జి.రామస్వామి గౌడ్‌లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ప్రవేశాలు పొందాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు నంగునూరు ఉన్నత పాఠశాలలో సెల్‌నంబర్ 9912959850 ను సంప్రదించాలన్నారు.

కేసీఆర్‌తో చర్చించి సమస్యలు పరిష్కరించుకుందాం

- గజ్వేల్ నుంచి భారీ మెజార్టీతో కేసీఆర్‌ను గెలిపించుకుందాం
- శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్



నవతెలంగాణ-గజ్వేల్
నియోజకవర్గం నుంచి సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించు కుందామని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ పేర్కొన్నారు . బుధవారం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గం ముదిరాజ్ సంఘ నేతలు ఆయనను కలిశారు. అనంతరం బండ ప్రకాష్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని గోస పడకుండా ముదిరాజులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని, ముదిరాజుల సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీట వేస్తూ అన్ని రకాలుగా ప్రోత్సహిస్తున్నారన్నారు. ముఖ్యంగా ముదిరాజులు విడిపోవద్దని, సంఘటితంగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కేసీఆర్ నేతృత్వంలో మాత్రమే ముదిరాజుల అభ్యున్నతి సాధ్యపడుతుందన్నారు. ముదిరాజులకు టూ వీలర్స్, త్రీ వీలర్స్, ఫోర్ వీలర్స్ సబ్సిడీపై అందజేస్తూ గౌరవంగా బ్రతికేందుకు చేయూతనిచ్చిన కేసీఆర్‌ను మర్చిపోవద్దన్నారు.

మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దిన కేసీఆర్‌కు అండగా నిలుద్దాం

- మండల పార్టీ అధ్యక్షులు వేలూరి వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-వర్గల్
మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దిన కేసీఆర్‌కు అండగా నిలుద్దామని మండల పార్టీ అధ్యక్షులు వేలూరి వెంకట్ రెడ్డి, జెడ్పిటిసి బాలు యాదవ్, జిల్లా పార్టీ యువజన విభాగం అధ్యక్షులు నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం వేలూరులో సర్పంచ్ పాపిరెడ్డి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు జహంగీర్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చిన కేసీఆర్‌కు గజ్వేల్ నుంచి హ్యాట్రిక్ విజయం అందించి కేసీఆర్‌కు కానుకగా ఇద్దామని , తద్వారా మరోసారి ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి రాష్ట్రంలోనే గజ్వేల్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలుపనున్నట్లు వివరించారు. ఎంపీపీ రమేష్ గౌడ్, ప్యాక్స్ చైర్మన్ రామకృష్ణారెడ్డి , మండల పార్టీ ఉపాధ్యక్షులు మహిపాల్ రెడ్డి, సర్పంచులు సంధ్యా జానీ, నర్సింహారెడ్డి, నేతలు ప్రవీణ్‌గౌడ్, కుమార్, జయపాల్ రెడ్డి, భాస్కర్ గౌడ్, పడిగె రాజు, చాంద్ పాషా, మహబూబ్, మల్లేశం, లింగం, ప్రశాంత్, షాదుల్లా పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులకు బైండోవర్ నోటీసులు ఇవ్వడం సరికాదు

- జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ సూర్య వర్మ



నవతెలంగాణ- సిద్దిపేట
కాంగ్రెస్ నాయకులకు బైండోవర్ నోటీసులు ఇవ్వడం సరికాదనీ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ సూర్య వర్మ అన్నారు. పోలీసులు సిద్దిపేట జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ సూర్య వర్మకి, ఇతర ముఖ్య నాయకులకు బైండోవర్ నోటీసులు బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని వెన్నులో భయంతో ఏం చేయలో అర్థం కాక నేతలకు బైండోవర్ నోటీసులు ఇస్తున్నారన్నారు. పోలీసులు ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా వ్యవహరించడం మానేసి అందరిని సమానంగా చూడాలన్నారు.

అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్‌కే ఓటు వేయండి



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్
నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధిని మరింత సాధించాలంటే బీఆర్ఎస్‌కే పట్టం కట్టాలని సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గంలో సిద్దిపేట అర్బన్ మండలం బక్రి చెప్యాల, దమ్మన్న గారి గూడెం, పొన్నాల గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా గ్రామస్తులు సుడా చైర్మన్‌కు గ్రామస్తులు డప్పు చప్పులతో మంగళహారతులతో, ఆటపాటలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఎంత అభివృద్ధి చెందిందో ఓటర్లు అవగతం చేసుకొని, ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలన్నారు. ప్రచారం కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు శ్యాంసుందర్ రెడ్డి, తన్నీరు రేణుక శ్రీనివాస్ ఎంపీపీ సబిత ప్రవీణ్ రెడ్డి, ఎంపీటీసీలు బోనాల రంగం, మమత యాదగిరి, బీఆర్ఎస్ అర్బన్ మహిళా విభాగం అధ్యక్షురాలు కంది చంద్రకళ, బీఆర్ఎస్ అర్బన్ శాఖ అధ్యక్షులు ఎద్దు యాదగిరి, యూత్ విభాగం నాయకులు విజయ్, నరేష్, తిరుపతి, సంపత్ యాదవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పథకాలను ఇంటింటికి చేర్చిన ఘనత ఎమ్మెల్యేదే



నవతెలంగాణ-బెజ్జంకి
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన అభివృద్ధిని బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటెయ్యాలని మానకొండూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ యువజన నాయకుడు లింగాల రాజశేఖర్ ప్రజలను విజ్ఞప్తి చేశారు. బుధవారం మండల పరిధిలోని కల్లెపల్లి గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి మేనిఫెస్టోతో లింగాల రాజశేఖర్ ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ఓట్లు అభ్యర్థించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను నియోజకవర్గంలోని ఇంటింటి చేర్చిన ఘనత ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దేనని, ఈ ఎన్నికల్లో రసమయిని మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. దీటీ బాలనర్స్, చింతకింది పర్శరాములు వడ్లూరి పర్శరాములు, వ ంకాల రాజు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీకి మద్దతుగా దాసరి సంఘం తీర్మానం



నవతెలంగాణ-దుబ్బాక రూరల్
మండలంలోని పెద్దగుండవెల్లి గ్రామానికి చెందిన దాసరి సంఘం సభ్యులంతా మెదక్ ఎంపీ, దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని బుధవారం మండల పరిశీలకులు యెల్లు రవీందర్ రెడ్డి, జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సద్ది రాజిరెడ్డి ఆధ్వర్యంలో తీర్మానం చేశారు. గ్రామ అధ్యక్షులు మలుగారి ప్రేమ్, పంజా సత్యనారాయణ, బుచ్చిరెడ్డి, సారా శ్రీనివాస్ గౌడ్, దీకొండ శ్రీనివాస్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిన్ని సంజీవ రెడ్డి, ఉపసర్పంచ్ రవి, మాజీ రేకులకుంట చైర్మన్ రామచంద్రం, ఎల్లయ్య, రైతు అధ్యక్షులు తాళ్ల మల్లారెడ్డి, దండు ఎల్లయ్య, దండు మల్లేశం, దండు నర్సింలు, బిట్ల పర్శరాములు, మూర్తి కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-నంగునూరు
బీఆర్ఎస్ అభ్యర్థి,మంత్రి హరీశ్‌రావుకి లక్షన్నర మెజార్టీయే లక్ష్యంగా నంగునూరు మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దర్గపల్లి, జేపీ తండా గ్రామాల్లో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫామ్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి నేతృత్వంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడోసారి భారీ మెజార్టీతో మంత్రి గెలుపు ఖాయమన్నారు. ప్రతిపక్ష పార్టీలన్నీ డిపాజిట్ కోల్పవడం మరో సారి ఎదుర్కొంటాయన్నారు. జడ్పీటీసీ తడిసిన ఉమా, సర్పంచులు సీతా బాలయ్య, బిక్షపతి నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆనగోని లింగం గౌడ్, నాయకులు వెంకట్ రెడ్డి, రాజిరెడ్డి, మల్లయ్య, సారయ్య, మహిపాల్ రెడ్డి, గోవిందారం రవి, సంగు పురేందర్, గుడికందుల పద్మ, రాములమ్మ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే గ్రామ అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-దుబ్బాక రూరల్
బీఆర్ఎస్ తోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని నమ్మి తమ గ్రామ అభివృద్ధి కోసం తాము బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరుతున్నామని 7వ వార్డ్ మెంబర్ దండు రాజు అన్నారు. మండలంలోని పెద్దగుండవెల్లి గ్రామానికి చెందిన 30 మంది బీజేపీ కార్యకర్తలు గ్రామ సర్పంచ్ సద్ది రాజిరెడ్డి, గ్రామ అధ్యక్షులు మలుగారి ప్రేమ్ ఆధ్వర్యంలో మండల ఎన్నికల పరిశీలకులు యెల్లు రవీందర్ రెడ్డి, జెడ్పీటీసీ కడతల రవీందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండు వా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పంజా సత్యనారాయణ, బుచ్చిరెడ్డి, సారా శ్రీనివాస్ గౌడ్, దీకొండ శ్రీనివాస్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు రాఘవ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిన్ని సంజీవ రెడ్డి, ఉపసర్పంచ్ రవి,మాజీ రేకులకుంట చైర్మన్ రామచంద్రం, ఎల్లయ్య, మల్లారెడ్డి, ఎల్లయ్య, పర్శరాములు, మూర్తి కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీళ్లను ప్రజలకు అందించాలి

సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్

నవతెలంగాణ-చేగుంట

మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్న నీటిని ప్రజలకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం ఎంపీపీ సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. అనంతరం అధికారులు వారు చేసిన పనుల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాలలో మిషన్ భగీరథ నీళ్ల బాధలు అక్కడక్కడ ఉన్నాయని, తక్షణమే అధికారులు స్పందించి, చిన్నచిన్న రిపేర్లు ఉంటే వాటిని సరిచేసి ప్రజలకు నీటిని అందించాలన్నారు. ఇటీవల గర్భిణీతో



ఉన్న మహిళ హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రిలో డెలివరి కోసం వెళితే అక్కడ రక్తం తక్కువ ఉందని డాక్టర్లు డెలివరీ సాధ్యం కాదని చెప్పడంతో వారు తనకు ఫోన్ చేశారన్నారు. తక్షణమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అనిల్ కుమార్‌కు ఫోన్ చేసి సమస్య గురించి చెప్పడంతో ఆయన వెంటనే స్పందింవచారన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అనిల్ కుమార్ తక్షణమే అక్కడున్న ఆరోగ్యశ్రీ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారన్నారు. గర్భిణీ సుఖప్రసవం జరిగి బాబు జన్మించాడన్నారు. ఆయన చేసిన సేవలకు డాక్టర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేసిన పనులు ఏవైనా మిగిలిపోయి ఉంటే వాటిని పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆనందమేరి, ఐకెపి ఎపిఎం లక్ష్మీనరసమ్మ, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఎం, ఇరిగేషన్ ఏఈ మమత, వైద్య అధికారి డాక్టర్ అనిల్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సువర్ణశైని, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు,తదితరులు పాల్గొన్నారు.

మతతత్వ పార్టీకి చోటు లేదు

నవ తెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ నియోజకవర్గంలో మతతత్వ పార్టీ బీజేపీకి చోటు లేదని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతతత్వ పార్టీ బీజేపీ అధికారంలోకి వచ్చేది లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్లు కూడా రావన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలు మరువారన్నారు. బీజేపీ మాటలను నమ్మే పరిస్థితిలో గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు లేరన్నారు. మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి. స్థానిక కౌన్సిలర్ కూరాకుల శ్రీనివాస్, ఆత్మ డైరెక్టర్ కూరాకుల సాయి తదితరులు ఉన్నారు.

సీఎం కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తాం

నవ తెలంగాణ-గజ్వేల్



ముఖ్యమంత్రి కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 17, 5 వార్డుల కౌన్సిల్ సభ్యులు లక్ష్మీ కిషన్ రెడ్డి, శ్యామల మల్లేష్ యాదవ్‌లు అన్నారు. బుధవారం ముత్రాజ్‌పల్లి, ఆఫీసర్స్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఇరువురు కౌన్సిల్ సభ్యులు పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు.

ఏకగ్రీవ తీర్మానం ఒక బూటకం

నవతెలంగాణ-ములగు



కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారంగా ముంపు గ్రామంలో బడి లేదు గుడి లేదు ఏకగ్రీవం ఎలా చేస్తామంటూ కొండ పోచమ్మ జలాశయ ముంపు బాధితులు నిరసన బాటపట్టారు. ఇటీవల ఇచ్చినా ఏకగ్రీవ తీర్మానం బూటకమని, ఏకగ్రీవానికి మాకు ఎలాంటి సంబంధం లేదంటూ ముంపు బాధితులు వాపోయారు. ములుగు మండలం కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామం మామిడ్యాల్లో రెండు రోజుల క్రితం కేసీఆర్‌కి మద్దతుగా పలువురు కుల సంఘాల పెద్దలు ఏకగ్రీవ తీర్మానాలు చేసి ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామానికి వచ్చిన మండల అధ్యక్షులుకి అందజేశారన్నారు. కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారంగా ముంపు గ్రామంలో కనీసం పునరావాస కాలనీలో చనిపోతే దహన సంస్కారాలకు స్థలం కరువైందన్నారు. బై బై కేసీఆర్ అంటూ ముంపు బాధితుల నినాదాలు చేశారు.

బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలి

నవతెలంగాణ-కోహెడ : మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంగణంలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్‌కుమార్ కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసరా పెన్షన్లతో వృద్ధులకు భరోసాగా నిలిచారన్నారు. పలు సంక్షేమ పథకాలతో పేద ప్రజలలో చెరగని ముద్ర వేశారన్నారు. అలాగే 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతు బీమా, కెసిఆర్ కిట్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం, నూతన గ్రామపంచాయతీ భవనాలు, సీసీ రోడ్లు లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీష్‌కుమార్‌ను హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంద రాజయ్య, వార్డు సభ్యుడు ర్యాగటి బాబు, నాయకులు వేల్పుల నారాయణ, వేల్పుల జాన్, వేల్పుల శంకర్, బందెల రాజమౌళి, వేల్పుల లక్ష్మీనారాయణ, తలారి నర్సయ్య, పొన్నాల లక్ష్మణ్, బందెల నర్సయ్య వేల్పుల మహేష్‌బాబు, మంద అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌దే విజయం



నవతెలంగాణ-తొగుట : ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి తెలిపారు. బుధవారం మండలంలోని కాన్గల్ గ్రామంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించడాని కి కాంగ్రెస్ చొరవ చూపిందని, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి కానుకగా దుబ్బాక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డిని గెలుపించి కానుకగా అందించాలన్నారు. ఈ ప్రచారంలో మండల ప్రధాన కార్యదర్శి ఉప్పలయ్య, విలేజి అధ్యక్షులు బషీర్ యుద్దీన్, మాజీ ఎంపీటీసీ పిట్ల సత్తయ్య, సీనియర్ నాయకులు మాసంపల్లి మైపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణ, తుక్కాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు బర్రెంకల స్వామి ముదిరాజ్, జీడిపల్లి స్వామి, మండల్ యూత్ అధ్యక్షులు స్వామి యాదవ్, సీనియర్ నాయకులు బ్రహ్మానంద రెడ్డి, కొండల్ రెడ్డి, ఉపాధ్యక్షులు స్వామి గౌడ్, కాన్గల్ యూత్ అధ్యక్షులు మహేష్, బిక్షపతి, అంజి రెడ్డి పాల్గొన్నారు.

హరీష్‌ను అధిక మెజార్టీతో గెలిపిద్దాం



నవతెలంగాణ-చిన్నకోడూరు : గ్రామ గ్రామాన కుల సంఘాలు హరీశ్‌రావుకు తమ మద్దతని ముక్తకంఠంతో నినాదిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ శర్మ తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గంలోని చిన్నకోడూర్ మండలం కమ్మర్లపల్లి, మైలారం, బిక్క బండ, కొండెంగలకుంట గ్రామాలలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సిద్దిపేట అభివృద్ధి ప్రదాత హరీశ్‌రావుకే మా సంపూర్ణ మద్దతు అంటూ పలు కుల సంఘాల వారు ఏకగ్రీవ తీర్మానాలు చేసి తీర్మాన పత్రాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ , ఎంపిపి కూర మాణిక్య రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కాముని శ్రీనివాస్‌లకు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్‌కి ప్రజల్లో మంచి స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొండం వనిత, వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య,సర్పంచ్ కాలువ ఎల్లయ్య, డీసీసీబీ డైరెక్టర్ రామచంద్రం, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కాముని ఉమేష్ చంద్ర, పీఏసీఎస్ చైర్మన్ ములుకల కనకరాజు పాల్గొన్నారు.

పిచ్చికుక్క దాడిలో నలుగురికి గాయాలు

నవతెలంగాణ-దుబ్బాక/ దుబ్బాక రూరల్

మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేట వార్డులోని పిచ్చికుక్క స్వైర విహారం చేసి నలుగురిని బుధవారం గాయపరిచింది. ఇంటి వద్ద పనులు చేస్తున్న కర్నాల స్వామి, బూరు లచ్చవ్వ, అంజయ్య, బొల్లి విజయలను ఒకరి తర్వాత ఒకరిపై దాడి చేసింది. ఈ ఘటనలో వారి కాలు పిక్కలపై కాటు వేసింది. తీవ్ర రక్తస్రావం కావడంతో వెంటనే స్థానికులు 108కి సమాచారం ఇచ్చారు. వెంటనే వారిని అంబులెన్స్‌లో దుబ్బాక ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ సమయానికి విరుగుడికి ఇంజక్షన్ అందుబాటులో లేకపోవడంతో సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు జరగకుండా మున్సిపాలిటీ కమీషనర్, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

పదేండ్ల అధికారంలో అంత అవినీతే

నవతెలంగాణ-బెజ్జంకి : పదేండ్లాధికారంలో బీఆర్ఎస్ ప్రభుత్వానిది అంత అవినీతేనని కరీంనగర్ కాంగ్రెస్ జిల్లాధ్యక్షులు మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ ఆరోపించారు. బుధవారం మండల పరిధిలోని నర్సింహులపల్లి, పోతారం, రేగులపల్లి, తిమ్మాయిపల్లి, గుగ్గిల్ల గ్రామాల్లో కవ్వంపల్లి సత్యనారాయణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు ప్రజల జీవనానికి సోపానాలన్నారు. నర్సింహులపల్లి గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం అనంతరం సర్పంచ్ కుసుంబ అంజవ్వ కుటుంబ సభ్యులు కాంగ్రెస్‌లో చేరారు. అంతకుముందు పాపన్నపల్లి గ్రామానికి చెందిన తిప్పారపు మల్లేశం కవ్వంపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. నాయకులు ఒగ్గు దామోదర్, రత్నాకర్ రెడ్డి, శానకొండ శ్రవణ్, మంకాల ప్రవీణ్, మాజీ ఏఎంసీ చైర్మన్ అక్కెరవేణి పోచయ్య, మాజీ సర్పంచ్ చెప్యాల శ్రీనివాస్, మానాల రవి పాల్గొన్నారు.

ఇసుక లారీ బోల్తా

నవతెలంగాణ దుబ్బాక రూరల్

40 టన్నుల లోడ్ తో వెళ్తున్న ఇసుక లారీ అదుపుతప్పి బోల్తా పడిని ఘటన దుబ్బాక మండలంలోనీ తిమ్మాపూర్ గ్రామంలో సిద్దిపేట-రామాయంపేట జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి 11 గంటలకు చోటుచేసుకుంది. స్థానికులు, వాహనదారులు తెలిపిన వివరాల ప్రకారం... కరీంనగర్ నుంచి జహీరాబాద్‌కు 40 టన్నుల లోడ్ వెళ్తోంది. తిమ్మాపూర్ గ్రామ శివారులో రాత్రి 11 గంటలకు ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పిస్తున్న క్రమంలో వెహికల్ ఫ్రంట్ కమాన్ పట్టి విరగడంతో అదుపు తప్పడంతో లారీ రోడ్డు పక్కన గల మోరీని ఢీకొని బోల్తా కొట్టింది. ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్‌కు స్వల్ప గాయాలు కావడంతో ప్రాణాపాయం తప్పింది. అతివేగంగా ఇసుక లారీలు వెళ్లడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

కొల్చారంలో కాంగ్రెస్‌కు భారీ షాక్

నవతెలంగాణ-కొల్చారం 3



కొల్చారం మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలిందని చెప్పుకోవచ్చు. మండలంలోని పైతర గ్రామానికి చెందిన కౌడిపల్లి డివిజన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లుగారి శ్రీనివాసరెడ్డితోపాటు వివిధ గ్రామా ల కాంగ్రెస్ పార్టీ నాయకులు నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి పెద్ద సంఖ్యలో గురువారం నర్సాపూర్‌లో నిర్వహించే సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభలో చేరుతున్నారు. కౌడిపల్లి డివిజన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లుగారి శ్రీనివాసరెడ్డి బుధవారం నవ తెలంగాణతో మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా మెదక్ పార్లమెంట్ ఇంచార్జిగా కొనసాగిన గాలి అనిల్ కుమార్ టిక్కెట్ దక్కకపోగా, అధిష్టానం ఇచ్చిన హామీ మేరకు పార్టీలో సముచిత స్థానం దక్కడం లేదని, కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం వ్యక్తిగత రాజకీయాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అటువంటి వారికే అధిష్టానం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. అందుకోసం పార్టీని వీడుతూ నర్సాపూర్‌లో నిర్వహించే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభలో సీఎం కేసీఆర్ అధ్యక్షతన గులాబీ కండువా కప్పుకోనున్నట్లు ఆయన తెలిపారు.

ఎమ్మెల్యే దళిత, మహిళా వ్యతిరేకి

నవతెలంగాణ-నార్సింగి 12



దుబ్బాక ఎమ్మెల్యే రఘునం దన్ రావు దళిత, మహిళా వ్యతిరేకి అని వల్లూరు గ్రామ సర్పంచ్ ఆనందాస్ మహేశ్వరి ఆరోపించారు. వల్లూరులో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతంలో నూతన పంచాయితీ కార్యాలయ ప్రారంభోత్సవం కొరకు తాను దళిత మహిళ అని ప్రోటోకాల్ పాటించకుండా తనకు సమాచారం ఇవ్వకుండా తాను ఒక్కడే కార్యక్రమం పూర్తి చేసుకున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా నియోజకవర్గ, మండల మహిళలు, విషయాన్ని గ్రహించాలని, బీజేపీ అభ్యర్థి గెలిస్తే దళితులకు, మహిళలకు అడుగడుగునా అవమానాలే ఎదురవుతాయన్నారు. మహిళల, దళితుల అభివృద్ధి కి పాటు పడిన బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలన్నారు.

పేదలకు అన్యాయం చేస్తున్న అధికార పార్టీ



నవతెలంగాణ నర్సాపూర్

శివంపేట మండలంలో అధికార పార్టీకి చెందిన నాయకులు పేదలకు అన్యా యం చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి అన్నారు. బుధవారం శివంపేట మండల పరిధిలోని దొంతి గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్ లో శివంపేట మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రజలను ప్రలోభ పెట్టడానికి అధికార పార్టీకి చెందిన నాయకులు మద్యం, డబ్బులు పంపిణీ చేస్తారని వారి డబ్బు మద్యానికి లొంగకుండా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్, చింతల కరుణాకర్ రెడ్డి, సువాసిని రెడ్డి, శివంపేట మాజీ సర్పంచ్ నవీన్ గుప్తా, మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, నాయకులు గణేష్ గౌడ్, రవీందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

బహుజన రాజ్యాధికారం బీఎస్పీతోనే సాధ్యం

నవ తెలంగాణ-రాయపోల్



బహుజన రాజ్యాధికారం సాధించాలన్న, బహుజనులు అన్ని రంగాల్లో రాణించి రాజకీయాల్లో ఎదగాలంటే బీఎస్పీని గెలిపించాలని దుబ్బాక బిఎస్పి అభ్యర్థి సల్క మల్లేష్ యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎల్కల్, బేగంపేట, వడ్డేపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో ఏ గ్రామానికి పోయిన అపురూప స్పందన దక్కిందన్నారు. ఏనుగు గుర్తుకు ఓటు వేసి మన దుబ్బాక ను మనమే ఏలుదామన్నారు. కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ అధ్యక్షులు జింక సంజీవ్, నియోజకవర్గం ఇన్చార్జి అనాజిపూర్ సంజీవ్, నియోజవర్గం ఉపాధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి రాజేష్, రాయపోల్ మండల అధ్యక్షులు స్వామి, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు నల్క నర్సింలు, బీవీఎఫ్ కన్వీనర్ సుధాకర్ రాజు పాల్గొన్నారు.